నేటి దినపత్రిక సూర్య
18వ వసంతంలోకి..
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 11 అక్టోబరు 2024 పేజీలు 8

## కరుణించవా.. కనకదుర్గా



శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చీమకుర్తి శ్రీ హరిహరక్షేత్రంలో శ్రీకనకదుర్గా అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు దంపతులు విశేష పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. వనదుర్గాదేవి అలంకరణలో శ్రీవాసవి మాత పూజలు అందుకున్నారు.

# ఘనంగా దామచర్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు

**నాయుడుపాలెం నివాసంలో సంబరాలు - వల్లూరమ్మ గుడిలో కుటుంబ సభ్యులతో పూజలు**

**కుటుంబ సభ్యులు, అభిమానులు మధ్య కేక్ కటింగ్**

**ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే దామచర్ల, సత్య దంపతులు, కుటుంబ సభ్యులు**

**నాయుడుపాలెంకు భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్ళు**

**పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపిన కూటమి నేతలు, అభిమానులు**

టంగుటూరు, ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు తన యులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ తండ్రి దామచర్ల వెంకట కృష్ణారావు జన్మదిన వేడుకలు గురువారం ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. టంగుటూరు మండలంలోని తూర్పునాయుడు పాలెంలోని ఆయన నివాసం వద్దకు పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యుల మధ్య వెంకట కృష్ణారావు బర్తడే కేక్ కట్ చేసి తన భార్యకు, కుటుంబ సభ్యులకు, ఎమ్మెల్యే జనార్ధన్ కుటుంబ సభ్యులకు తినిపించారు. అలాగే వెంకట కృష్ణారావుకు కుటుంబ సభ్యులు కేకు తినిపించారు. వెంకట కృష్ణారావు జన్మదిన పురస్కరించుకొని కుటుంబ సభ్యులు మండలంలోని వల్లూరు గ్రామం వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు





నిర్వహించారు. వల్లూరమ్మ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రమేష్ బాబు, దేవాలయ ప్రధాన అర్చకులు, దేవాలయ సిబ్బంది వెంకట కృష్ణారావు కుటుంబ సభ్యులకు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. వల్లూరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అనంతరం వెంకట కృష్ణారావుదంపతులకు, ఎమ్మెల్యే జనార్దన్ దంపతులకు పలువురు నాయకులకు ఈవో రమేష్‌బాబు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేశారు. తూర్పు నాయుడుపాలెంలోని వెంకట కృష్ణారావు గృహంలో జరిగిన జన్మదిన వేడుకలలో వెంకట కృష్ణారావు సోదరులు పూర్ణచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో పాటు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రియాజ్, కంది రవిశంకర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మేయర్

మిగతా 3లో







తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సతీమణి గీతాలతారెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, సతీమణి చందనారెడ్డి, కుటుంబ సభ్యులు గురువారం దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి సూర్యప్రభ వాహనసేవలో తరించారు.



# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వైద్యులకు సూచించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, యర్రగొండపాలెం కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఎన్‌టిఆర్ వైద్య సేవల కౌంటర్‌ను, రోగుల రిజిస్ట్రేషన్ రూమును

మిగతా 3లో

# ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ కల త్వరలో సాకారం

**దర్శి నియోజకవర్గంలో క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి మంత్రి అంగీకారం**

**పల్లెపల్లెకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు, బస్టాండ్లు ఆధునీకరణ**

**రవాణా క్రీడా శాఖా మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హామీ**

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛగా గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రారంభమైన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ గత వైసిపి ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసింది. దీనిపై కూటమి ప్రభుత్వం దర్శి ప్రజల ఉపాధి అవకాశాలు పెంచే డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటుకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం సచివాలయంలో రవాణా, క్రీడా మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసి సమస్యపై వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి త్వరలో తిరిగి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ దర్శిలో ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. 2014 తెలుగుదేశం ప్రభుత్వంలో దర్శిలో ప్రతిష్టాత్మ



కమైన ప్రాజెక్టుగా ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ రూ.18 కోట్లతో మంజూరు చేసి పనులు ప్రారంభించారు. దాదాపు మూడు కోట్ల రూపాయల వ్యయాన్ని కూడా ఖర్చు చేశారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పట్టించుకోకుండా గాలికి వదిలేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తిరిగి ఆ ప్రాజెక్టును ప్రారంభించేందుకు మంత్రిని కలవడం జరిగిందని డాక్టర్ లక్ష్మి తెలిపారు. గత అంచనాలను రివైజ్ చేస్తూ 28 కోట్ల అంచనాలతో మంత్రికి అందజేయడం జరిగిందని చెప్పారు. అంతేకాక గ్రామీణ ప్రాంతాల అన్నింటికీ తిరిగి ఆర్టీసీ బస్సులను నడపాలని, ప్రజల రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. సంబంధిత గ్రామాలతో కూడిన వివరాలను వెంటనే అందజేస్తే ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సు వెళ్లేందుకు తక్షణమే చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. దర్శి, ముండ్లమూరు బస్టాండ్‌ను కూడా ఆధునికరిస్తామని ప్రయాణికులకు

మిగతా 3లో

## బాబా వారికి కలశాభిషేకం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవ స్థానం నందు 106వ ఆరాధనోత్సవాల సందర్భంగా గురు వారం శ్రీ బాబా వారికి కలశాభిషేకం జరిపించారు. అభి షేకంను తిరువీధుల బాలాజీ ఉదయ భాస్కరి, మాదాల ప్రవీణ్ రాజు-సుధారాణి,జాలాది నాగరామ కోటయ్య-బాలా త్రిపుర సుందరి, కౌతరపు చంద్రశేఖర శర్మ-జయ లక్ష్మి,మద్దుల రాంబొట్లు- నగరాజకుమారి దంపతులు నిర్వహించారు.అభిషేకాది కార్యక్రమాలను దేవస్థాన ప్రధాన అర్చకులు మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ,భాను ప్రకాష్‌లు నిర్వహించారు.కార్యక్రమాలను దేవస్థాన అధ్య క్షులు తమ్మన రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి మెంటా సాంబశివరావు,కోశాధికారి బూర్లె కిరణ్ కుమార్,జవ్వాది వెంకటేశ్వరరావు,చన్నగిరి పాపారావు, కొన్నిపాటి వెంకటేశ్వ రరావు,మహిళా కమిటీ సభ్యులు పంచుమర్తి పద్మా వతి,తదితరులు పర్యవేక్షించారు.

## నంద్యాల రోడ్డు సచివాలయాన్ని కమిషనర్ తనిఖీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నంద్యాల రోడ్డు లో గల సచివాలయాన్ని తనిఖీ చేసిన గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇండ్ల పన్ను వసూ లు, వాటర్ టాక్స్, ట్రేడ్ లైసెన్సు నోడల్ అధికా రులు రెగ్యులర్గా తనిఖీ చేసి ట్యాక్స్ కలెక్షన్ చేసి గిద్దలూ రు నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాస్ పేర్కొన్నారు.

## ఓబుల్ రెడ్డి వైద్యశాల హాస్పిటల్స్ సిబ్బందికి దుస్తులు పంపిణీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: దుర్గాష్టమి పండుగ సం దర్భంగా స్వర్గీయ కందుల నాగార్జున రెడ్డి సతీమణి కం దుల ప్రమీల దేవి చేతుల మీద డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి సౌజన్యముతో 100 మంది సభ్యులకు, హాస్పి టల్ సిబ్బందికి, మహిళలకు పట్టు చీరలు, పురుషులకు పట్టు వస్త్రములు కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ నందు బహుకరించడం జరిగింది. విజయదశమి పండుగ సం దర్భంగా అందరికీ మంచి జరగాలని, శరన్నవ రాత్రు లు ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలని కందుల ఓబుల్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ కందుల గౌతమ్ నాగిరెడ్డి కోరుకున్నారు. విజయ దశమి చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను ఇంటిల్లి పాది సుఖ సంతోషాలతో గడపాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధించాలని వైద్య శాల చైర్మన్ కందుల గౌతమ్ నాగిరెడ్డి తెలిపారు.

## ఆరో వార్డు దుర్గాదేవి రూపంలో అమ్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దసరా నవ రాత్రుల సందర్భ ంగా 8 వరోజు దుర్గాదేవి రూప ంలో అమ్మవారి అలంకరణ తో బాపట్లలోని 6 వ వార్డు రెల్లి వీధి నందు శ్రీశ్రీశ్రీ దుర్గా బావ ని దేవ స్థానం నందు దర్శన మి చ్చిన అమ్మవారు.

# శ్రీ కనకదుర్గమ అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రజలు సుఖ సంతోషాలతో జీవించే లక్ష్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవి న్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన నిజాంపట్నం జల్సా బజార్లో టిడిపి నాయకులు కేసన రామకృష్ణ మరియు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని గురువారం శివప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మంచి ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నాం ప్రజలు ఆనందంగా జీవిం చాలన్నదే మన ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ప్రశాంతమైన వాతావ రణంలో జీవించే లక్ష్యంగా మన ప్రభుత్వం పాలన సాగుతు ందన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిప్రదాత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత మన అందరి స్ఫూర్తి ప్రదాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో మన కూటమి ప్రభుత్వం నాలుగు నెలల పాలనలో ప్రజలు అభివృద్ధి సంక్షేమం ధ్యే యంగా పనిచేసిన విషయం మీ అందరికీ తెలుసు మన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సారధ్య ంలో రేపల్లె నియోజకవర్గంని అభివృద్ధి ధ్యేయంగా మౌలిక వసతుల రూపకల్పన అభివృద్ధి దిశగా మార్చుకుందామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పదవుల్లో ఉన్న టిడిపి నాయకులు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బ య్య, ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు, తాత ఏడుకొం డలు, మెరైన్ బోట్లు అసోసియన్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిడి రామకృష్ణ, చెరుకుపల్లి టిడిపి నాయకుడు కుమారస్వామి, ఎంపీటీసీలు రాజేష్ ఖన్నా, నాజర్ ఖాన్, నాయుడు గోపి, మరక శ్రీనివాసరావు, నాగుల పున్నారావు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు, మహిళలు పాల్గొ న్నారు. ఈ సందర్భముగా వారందరూ అన్నదాన కార్యక్ర మంలో పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరందరి కలయికతో గ్రామంలో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు.

# ఎక్సైజ్ స్టేషన్‌ను పరిశీలించిన ఒంగోలు డిప్యూటీ కమిషనర్



నగరం, మేజర్‌న్యూస్: మద్యం దుకాణాలకు ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకున్న విధానం వాటి అమలు తీరును పరిశీలి ంచేం దుకు స్థానిక ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌ను ఒంగోలు డిప్యూటీ కమిషనర్ కె. హేమంత్‌నాగరాజు సందర్శించారు. గురువారం నూతన మద్యం విధానం అమల్లో భాగంగా ఆయ న దర ఖాస్తులు స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. డిజిటల్ అసిస్టెం ట్, దరఖాస్తుదారులతో ఆయన మాట్లాడి తగు సలహాలు, సూచనలు చేశారు. స్థానిక ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని మూడు మండలాలకు 116 దరఖాస్తులకు గాను రూ.2.32 కోట్లు నగదు జమ అయినట్లు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సిఐ మార్టూరి శ్రీరాంప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. నగరం మండలంలో మూడు షాపులు అనగా షాపు నెం.45, 46, 47, నిజాంపట్నం మండలంలో నాలుగు షాపు నంబర్లు 48, 49, 50, 51, చెరుకుపల్లి మండ లంలో ఐదు షాపు నం బర్లు 52, 53, 54, 55, 56గా ఉన్నా యన్నారు. మద్యం దుకా ణాలకు దరఖాస్తు చేయాల్సిన వారు స్థానిక ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ లో సంప్రదిం చాలన్నారు. ఎవరైనా తమంతట తాముగా ఆన్‌లై న్‌లో హెచ్ టిటిపిఎస్:// హెచ్‌పిఎఫ్‌ఎస్‌పి ఆర్‌ఓజె ఇసి టి.కాం నందు నమోదుచేసి క్రెడిట్, డెబిట్ కార్డు, నెట్‌బ్యాంకింగ్ లేక సిఎఫ్ ఎంఎస్ చలాను ద్వారా ఫీజు చెల్లించి లక్కీ డ్రాలో పాల్గొ నాలని, ఈ నెల 14న బాపట్లలోని జమ్ముల పాలెం రోడ్డులోని ఎంఎస్‌ఆర్ కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టరు వారి ఆధ్వర్యం లో డ్రా నిర్వహిస్తారన్నారు. ఆసక్తిగల వ్యాపా రస్తులు నేడు అన గా శుక్రవారంలోపు దరఖాస్తు చేసికోవాలని ఆయన కోరారు.

# 8వ రోజు దుర్గాదేవి అవతారంలో అమ్మవారి దర్శనం



తరేపల్లే మేజర్‌న్యూస్: దేవి నవరాత్రుల్లో భాగంగా 8వ రోజు దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమి చ్చారు. పట్నంలోని ఓల్డ్ టోన్ కన్యకాపరమేశ్వరి ఆలయం లో దుర్గాదేవి అవతారంలో కోరిన కోరికలు తీర్చే కొంగు బం గారంగా పిలవబడుతున్న శ్రీ శ్రీ కనకదుర్గమ్మ దేవాల యం గ్యాస్ గోడౌన్ ఎదురుగా ఆరవపల్లి రోడ్డులో వేంచేసి ఉన్న ఈ ఆలయం నందు అమ్మవారిని దుర్గామా తగా అలం కరించి భక్తులు విశేష పూజలు, అభిషేకాలు, పసుపు కుంకు మ లతో విశేష పూజలు నిర్వహించారు. ముత్యాల లక్ష్మణ రావు గృహలక్ష్మి దంపతులు పర్యవేక్షణలో ఈ దేవాల యము నందు సరస్వతి మాతగా అలంకరిం చి భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. శ్రీశ్రీ శ్రీ బూర్గులమ్మ దేవాలయంలో అమ్మవారిని దుర్గామాత అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైలు పేటలో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవాలయము నందు పట్టాభి రామస్వామి దేవాలయం నందు, ఇసుకపల్లి చెన్నమలేశ్వర స్వామి దేవాలయం నందు, చంద్ర మౌళి పార్క్ వద్దగల శ్రీ ఆంజనే య స్వామి దేవాలయము నందు దేవి నవరాత్రుల సందర్భంగా కనక దుర్గమ్మ అమ్మవారిని దుర్గాదే వి గా అలంకరించి విశేష పూజలు అభిషేకాలు భక్తులు నిర్వహిం చారు. రేపల్లె నిజాంపట్నం రోడ్ లో గల శ్రీ శారదాంబ దేవాల యంలో అమ్మవారిని సరస్వతి మాతగా అలంకరించి భక్తులు అర్చకులు అమ్మవారికి ప్రత్యే క పూజలు నిర్వహించారు. పలు దేవాలయాల్లో దసరా ఉత్స వాలు అంగరంగ వైభవంగా జరుగుతూ ఉన్నాయి. విద్యుత్ దీపాల కాంతులతో దేవాలయాలు ముస్తాబు చేశారు.

# శ్రీ కనకదుర్గాదేవి గా వాసవి అమ్మవారు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రి మహోత్సవాల లో భాగంగా 8వ రోజైన గురువారం శ్రీవాసవి మాత అమ్మ వారు శ్రీ కనకదుర్గాదేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చింది.అమ్మవారికి పూజలను మద్దుల వెంక టేశ్వర రావు-అనూరాధ,బూర్లే వెంకట సుబ్బారావు- ధనల క్ష్మి,గు గ్గిలం వెంకటరాజేష్-రత్న, మద్దాల కోటేశ్వరరావు-గీత వాణి,తమ్మన రాధాకృష్ణ- సుధారాణి,బొలిశెట్టి తిరుమల శ్రీని వాసరావు-జ్యోతి కిరన్మయి,కోట రామమోహనరావు- ఆది లక్ష్మి,తూనుగుంట్ల సాంబశివరావు-అనిత,మద్దుల కనక లింగే శ్వరరావు-వసుంధరాదేవి, మానేపల్లి శివాజీ- గాయత్రి వీరితో పాటు మరో ముగ్గురు దంపతులు పూజలు నిర్వహి ంచా రు.దేవస్థాన ప్రధాన అర్చకులు వల్లూరి చరణ్ సాయి శర్మ భక్తులచే పూజలు జరిపించారు.అమ్మవారికి అలం కారాలను మద్దుల వెంకట రాజారామ్,బూర్లె వెంకటేశ్వర స్వామి, చన్న గిరి పాపారావు, రామాంజనేయులు కుమార్తె కుమారి చన్నా చరిష్మా లు అమ్మవారికి అలం కారాలు చేయించా రు. కూచి మంచి బదరీ నారాయణ-సునీత, తమ్మన నాగ వెంకట లక్ష్మీనారా యణ -ధనలక్ష్మి దీప,తటవర్తి అర్ధనారీ శ్వరుడు- రామ కుమా రి,నంబూరు రాజేంద్రప్రసాద్- అన్నపూర్ణేశ్వరి దంప తులతో పాటు బొలిశెట్టి సీతా మహాల క్ష్ములు ప్రసాద ద్రవ్యాలను అందిం చారు. లక్కీడిప్‌ను తమ్మన రమేష్ బాబు, వెలుగూరి చరత్ చంద్రకు మార్-కీర్తనలు స్పాన్సర్ చేశారు. రాత్రి 7 గంటలకు జాదు టైగర్,జాదూరత్న బిరు దాంకితులు తూనుగుంట్ల రామ లింగేశ్వరరావు(తెనాలి)వారి ఆధ్వర్యంలో"మ్యాజిక్‌షో" (ఇం ద్రజాల ప్రదర్శన)జరిగింది. కార్య క్రమాలను దేవస్థాన కమి టీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయి బాబా,గౌరవ అధ్యక్షులు మానేపల్లి చిన బుచ్చయ్య, కార్య దర్శి ఆలపాటి ఉపేం ద్ర,కోశాధికారి మాజేటి వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

## మున్సిపల్ కమిషనర్‌గా జి. రఘునాథరెడ్డి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ నూతన కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన జి. రఘునాథ రెడ్డి, బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఆదేశాలతో గురువారం ఉదయం పట్ట ణ పురవీధుల్లో పర్యటించారు. పారి శు ద్యం విషయంలో ఎక్కడా కూడా ప్రజ లకు ఇబ్బంది కలగకుండా చూడాలని పారిశుధ్య విభాగము వారికి సూచిం చా రు. అనంతరం డంపింగ్ యార్డ్ ను పరి శీలించారు.మంచి నీటి చెరువుని పరిశీ లించి వివరాలు అడిగి తెలుసుకున్నా రు. తదుపరి పట్టణ ప్రజలకు మంచి నీటి సరఫరాలో ఎటువంటి అవంతరములు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఇం జనీరింగ్ సిబ్బందికి సూచించారు.

## ఈ నెల14 నుండి పల్లెనిద్ర వారోత్సవాల



రేపల్లే, మేజర్‌న్యూస్: కమిషనర్ పంచా యతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ తాడేపల్లి వారి ఆదేశాల మేరకు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు రేపల్లె మండలంలోని 28 గ్రామపంచాయతీలో పల్లెనిద్ర పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రేపల్లె మం డల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శోభారాణి తెలిపారు. ఇందుకు సంబం ధించిన షెడ్యూల్‌ను ఆయా పంచా యతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బ ంది, నోడల్ స్థాయి, మండల స్థాయి, అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఎంపీడీవో శోభారాణి గురువారం తెలిపారు.

## ఘనంగా నాంచారమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామ దేవత శ్రీ నాంచారమ్మ తల్లి విగ్రహ ప్రతి ష్ఠ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వేదపం డితులు ఎన్ విశ్వనాధశాస్త్రి ఆధ్వర్యం లో పలువురు దంపతులచే మండప పూజలు,దీక్షా హోమం,పుష్పాధివాసం, నీరాజన మం త్రం పుష్పం కార్యక్రమా లను నిర్వహిం చారు. ఈ కార్యక్రమా లను మాజీ సర్పం చ్ మడసాని ముస లయ్య ,ఇమాడా బత్తుని నరసయ్య ,అల్లపర్తి శ్రీనివాస రావు,హనుమంతరా వు, వాసు, మడసాని నరసయ్య ,మాడసాని శివనాగేశ్వరరావు తది తరు లు పర్యవేక్షణ చేస్తున్నారు.

# యథేచ్ఛగా కాలం చెల్లిన మందుల విక్రయాలు

## మొద్దు నిద్రలో డ్రగ్స్ అధికారులు





కంభం, మేజర్‌న్యూస్: కంభం పట్టణం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న మందుల దుకాణంలో కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. నదిమ్ అనే వ్యక్తి తన 14 నెలల కూతురికి జలుబు, దగ్గుగా ఉందని ఓ సిరప్ కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి పాపకు ఆ సిరప్ వేసే క్రమంలో తేదీని చూడగా అది కాలం చెల్లి దాదాపు మూడు నెలలు గడిచినట్టు గమనించాడు. మందుల దుకాణం వద్దకు చేరుకొని మెడికల్ స్టోర్ యజమానిని ప్రశ్నించగా అతనిపై దురుసుగా ప్రవర్తించినట్టు సమాచారం. అంతేకాకుండా డ్రగ్స్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు కూడా ఇచ్చాడు. ఆ మేరకు డ్రగ్స్ ఇన్స్‌స్పెక్టర్ సంధ్య బస్టాండు సమీపంలోని మందుల దుకాణానికి వెళ్లి తనిఖీలు చేపట్టారు. అధికారులు కేవలం నామమాత్రంగానే తనిఖీలు చేపట్టిన తెలిసింది. గతంలో కూడా అనుమతి లేని టాబ్లెట్స్ విక్రయించడంపై పది రోజులపాటు షాప్‌ని సీజ్ చేసినట్టు సమాచారం. అయితే అధికారులు మళ్లీ ఓపెన్ చేయడం జరిగింది. జిల్లా అధికారులు స్పందించి క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత బాధితులు కోరుతున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



**మొదటి పేజీ తరువాయి** సందర్శించి రిజిస్ట్రేషన్ రికార్డ్సను, స్త్రీలు, పురుషుల సర్జికల్ వార్డులను, డయాలసిస్, శ్యా జు ఎా లి టి రూములను, అత్యవసర సేవా విభాగంను, కాన్పులు, పిల్లల వార్డులను, నవజాత శిశు సంరక్షణ కేంద్రంను, ఐటిడిఎ ప్రత్యేక వార్డును తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రికి కొంత భాగం కాంపౌండ్ వాల్ నిర్మించాల్సి వుందని, అలాగే ఆసుపత్రి ఆవరణలో లెవలింగ్ చేయాల్సి ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యదీద్యా, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, తహశీల్దార్ బాల కిషోర్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా యదీద్యా, ఇతర అధికారులు ఉన్నారు. తొలుత యర్రగొండపాలెంలో నూతనంగా నిర్మించిన రైతుబజార్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రైతుబజార్ ఆవరణలో లెవలింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ మార్కెటింగ్ శాఖ ఎడి ఉపేంద్రకుమార్‌ను ఆదేశించారు.

# శ్రీగిరి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తుల నుండి అపూర్వ స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేక కార్యక్రమాలు గురువారం ప్రారంభమైనాయి. జగముల నేలే బ్రహ్మాండ నాయకుడు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకోవడంతో పాటు భక్తితో స్మరించుకున్నారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి తోమాల సేవతో పాటు తులసి దళాలతో సహస్రనామార్చన నిర్వహించారు. సాయంత్రం హనుమంత వాహనంపై ఉభయ దేవేరులతో కొలువుదీరిన శ్రీవారిని భక్తులు నేత్రపర్వంగా దర్శించుకుని పులకిత గాత్రులయ్యారు. భక్త జన పరిరక్షకుడైన శ్రీవారికి భక్త్యంజలులు సమర్పించారు. భక్తుల గోవింద నామ స్మరణతో శ్రీగిరి ప్రతిధ్వనించింది. ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు శ్రీవారికి నిర్వహించే బ్రహ్మోత్సవాలు వాహన సేవల ప్రాముఖ్యతతో పాటు నవ విధ భక్తి మార్గాల గురించి చక్కగా వివరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మి కుమారి పొన్నూరు వెంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు.

శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం 7 గంటలకు శ్రీవారికి ఊంజల సేవ శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వి వి ఎస్ వినోద్ కుమార్ చే భక్తి సంగీత విభావరి జరుగుతాయని శ్రీగిరి దేవస్థానం నిర్వహకులు తెలిపారు.

# ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ కల త్వరలో సాకారం

**మొదటి పేజీ తరువాయి** సౌకర్యాలు మెరుగుపరుస్తామని వెల్లడించారు. దర్శి నుండి హైదరాబాదు, బెంగళూరు, తిరుపతి విశాఖపట్నం విజయవాడలకు బస్సులు పెంచాలని కోరారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చేపట్టిన క్రీడా ప్రాంగణాన్ని తిరిగి పూర్తిచేసి క్రీడాకారులకు అందుబాటులో తెచ్చేందుకు ప్రయత్నిస్తానని తెలియజేశారు. క్రీడాభివృద్ధికి మన కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, దర్శి వంటి గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను అభివృద్ధి చేసి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం ఉంటుందని మంత్రి తెలిపారు. అటు ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి, ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సు ఏర్పాటు ఆర్టీసీ బస్టాండ్‌లో ఆధునికరణ, ఎక్స్‌ప్రెస్ సర్వీసులపై మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సానుకూలంగా స్పందించడం ఆనందంగా ఉందని తెలియజేశారు.

# రూపుదిద్దుకుంటున్న బీఆర్ అంబేద్కర్ విగ్రహం

## ఏపి ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయభాను



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశ భవనంలో నిర్మితం కానున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం రూపుదిద్దుకుంటుందని ఏపి ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయభాను తెలియజేశారు. అంబేద్కర్ కాంస్య విగ్రహ నిర్మాణ పనులు అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజమండ్రి దగ్గర రావులపాలెంలోని సుధీర్ శిల్పశాల వారికి అప్పగించడం జరిగినదని తెలిపారు. సదరు విగ్రహ ఏర్పాటు పనులను ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన సుధీర్ శిల్పశాల ప్రధాన శిల్పి సుగంధం సుధీర్ బాబు ఆధ్వర్యంలో చక్కని రూపురేఖలతో నాణ్యమైన ఏడున్నర అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహం రూపుదిద్దుకుంటుంది. ప్రస్తుతం తొంబై శాతం పనులు పూర్తి చేయడం జరిగినదని ఈదర విజయ భాను తెలియజేసారు విజయవాడలో 125 అడుగుల విగ్రహం తయారు చేసిన బుర్ర ప్రసాద్ సాయిబాబా మెగా శిల్పశాల బొమ్మలూరులో క్యాస్టింగ్ గ్రాయిండింగ్ వెల్డింగ్ పనులు జరుగుచున్నాయని అసోసియేషన్ నాయకులు తెలిపారు.

# గుళ్లాపల్లిలో చోరీ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుళ్లాపల్లి గ్రామంలో జరిగిన చోరీ ఉదంతం గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు గుళ్ళపల్లి గ్రామంలోని హైవే పక్కన నూతనంగా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. వారు పనుల నిమిత్తం 5వ తేదీ శనివారం ఊరికి వెళ్లారు. పని ముగించుకొని గురువారం ఇంటికి వచ్చి చూడగా తలుపులు పగలగొట్టి ఉండటం గమనించి లోపలికి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి లోపలి వస్తువులు చిందరవందరిగా పడి ఉండటం గమనించి వెంటనే మద్దిపాడు పోలీసు వారికి సమాచారం ఇవ్వగా ఎస్సై శివరామయ్య తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితిని పరిశీలించి క్లూస్ టీమ్‌కి సమాచారం ఇవ్వగా, క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకొని వేలిముద్రలు సేకరించారు. తరువాత పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.









# ఘనంగా దామచర్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు

**మొదటి పేజీ తరువాయి** గంగాడ సుజాత, టిడిపి నాయకుడు మంత్రి శ్రీను, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు కామని విజయకుమార్, పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, టిడిపి మహిళా నాయకురాలు అనంతమ్మ, 29 డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీ, జిల్లాలోని పలువురు నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాదర్బార్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం అని శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు అన్నారు. కర్లపాలెం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండలంలో ఉన్న సమస్యలు ,అభివృద్ధి ,ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులపై చర్చించారు.ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ ప్రతి గురువారం ప్రజాప్రతినిధిగా తప్పని సరిగా కర్లపాలెం టీడీపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు.రాబోయే రోజుల్లో కూడా ఇలాగే జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పమిడి భాస్కరరావు ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, దొప్పల



పూడి రాజశేఖర్ ,షేక్ బాజి ,కట్టా సుజాత, పిట్ల వసంతరెడ్డి ,రావి రాంబాబు రెడ్డి,కుంచాల శివనాగిరెడ్డి, తంత్రి సురేష్ కుమార్,సయ్యద్ రఫీ ,పఠాన్ అహ్మద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలను లక్షాధికారులను చెయ్యాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: పేద మహిళలకు జీవనోపాధి కల్పించడంతో పాటు లక్షాధికారులను చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పేద మహిళల జీవన భృతి, ఆర్థిక ఎదుగుదలపై అనుబంధ శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. పిఎంఈజిపి పథకం కింద 135 యూనిట్లు బాపట్ల జిల్లాలో స్థాపించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం 66 యూనిట్లు మంజూరు కాగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. సత్వరమే లక్ష్యాలు చేరుకోవాలని ఆయన సూచించారు. పీఎంఎఫ్ఎంఈ పథకం కింద 4,500 యూనిట్లు స్థాపించడానికి కేంద్రం అనుమతులు ఇచ్చిందన్నారు. రూ.ఒక లక్ష నుంచి రూ.ఐదు



లక్షల వరకు రుణం పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. బ్యాంకర్లు సహకరించాలని, మహిళలను లక్షాధికారులను చేసే కార్యక్రమా ల్లో బ్యాంకర్లు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. డి ఆర్ డి ఏ పీడీ పద్మజ, డ్వామా పీడీ విజయలక్ష్మి, ఎల్ డి ఎం శివకృష్ణ, ఉద్యానవన శాఖ ఏడి జె. జెన్నెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో దాసుకు ఎమ్మెల్యేలు ముత్తుముల, జూలకంటి నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అర్థవీడు తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కుక్కముడి దాసు బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన స్వస్థలమైన మాచర్ల నియోజకవర్గం నుంచి విధులకు హాజరయ్యేందుకు అర్థవీడుకు వస్తుండగా మార్గం మధ్యలో దాసు గుండెపోటుకు గురయ్యారు. వారి మృతి పట్ల గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మాచర్ల నియోజకవర్గంలో వారి స్వస్థలమైన రచ్చమల్లు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డితో పాటు భౌతికకాయానికి పూలమాల



వేసి నివాళులర్పించారు. ఇరువురు ఎమ్మెల్యేలు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రజా ప్రతినిధులు జవాబు దారీతనంతో పనిచేయాలి

పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం లో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం లో అయిన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ ప్రజా ప్రతినిధులు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి అని ప్రజలందరికీ వారు నిత్యం అందుబాటులో ఉండాలి అని అన్నారు. అదే విధంగా మండలం లో జరుగుతున్న జరగాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికారులు దృష్టి



పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతారామ రాజు, ఎంపీడీవో సత్యనారాయణ, మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులను కలిసిన మున్సిపల్ కమిషనర్





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టి జి రఘునాథ రెడ్డి బాపట్ల జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ జె. వెంకట మురళిని మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణ ప్రజలకు పారిశుధ్యం, త్రాగునీరు విషయంలో, ఇతర పట్టణ అభివృద్ధి విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కమీషనర్ కి సూచించారు.అనంతరం జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ని కూడా మర్యాద పూర్వకంగా కలిశారు. తదుపరి బాపట్ల జిల్లా రెవిన్యూ అధికారి బాపట్ల పురపాలక సంఘం ప్రత్యేక అధికారి సత్తిబాబు బాబు తో కూడా భేటీ అయ్యారు.



# ప్రజలు మనస్సులో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి రతన్ టాటా

## టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: విలువలు, మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దార్శనికుడు రతన్ టాటా దేశాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థలను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన పద్మవిభూషణ్ రతన్ టాటా సేవలు చిరస్మరణీయం అని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. టాటా గ్రూప్ ఉత్పాదనలు వాడని భారతీయులు ఉండరు. మన దేశంలో ఏ మూల ఏ విపత్తు సంభవించినా భారీ విరాళంతో స్పందించే మానవత్వపు హృదయం రతన్ టాటా జీ నిజాయితీని, నిస్వార్థపరత్వాన్ని టాటా బ్రాండ్‌గా చేసిన రతన్ టాటాకి మరణం లేదు. ప్రజల హృద యాల్లో



చిరస్థాయిగా జీవించే ఉంటారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నమ్మకమైన టాటా ఉత్పత్తుల రూపంలో ప్రతి ఇంట్లోనూ మనందరినీ ప్రతిరోజూ చిరునవ్వుతో పలకరిస్తూనే ఉంటారు. రతన్ టాటా నిరుపమానమైన సేవలను స్మరిస్తూ, అశ్రు నివాళులు అర్పిస్తున్నానని గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

# భైరవకోనలో సినీ హీరో శ్రీకాంత్ పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ప్రముఖ సినీనటుడు హీరో శ్రీకాంత్ మిత్రబృందంతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హీరో శ్రీకాంత్ మిత్రబృందం ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిషాసురమర్ధని అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని హెూమపూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీహీరో శ్రీకాంత్ మిత్రబృందను ప్రముఖనాయకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు ఆధ్వర్యంలో దేవస్థానం అర్చకులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సినీహీరో శ్రీకాంత్, ఏ.కొత్త



పల్లి సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల, ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, యం.శ్యామసుందరరాజు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

# వివాహ వేడుకలో ఎమ్మెల్యే విజయ్ కుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలలోని మద్దూలూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన ఈసా బ్రహ్మానందం కుమారుడు వివాహం గురువారం జరిగిన వేడుకలలో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొని నవ దంపుతులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెంట మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, టిడిపి



నాయకులు నువ్వుల మీరయ్య, దాసరి రవి, సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువుకోసం సుమకి ఎమ్మెల్యే బిఎన్ రూ.50వేలు సాయం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామ వాస్తవ్యులు మున్నంగి సుమకి గుంటూరులో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో యంబి బియస్ కోర్సు చదువుకోవటానికి కొరకు వారికీ సహాయంగా సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ రూ.50వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

# జగన్‌ని కలిసిన చందన్ నాగ్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: వైయస్సార్‌సీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని సంత నూతలపాడు సమన్వయకర్త, మాజీ మంత్రి మెరుగు నాగార్జున తనయుడు బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మెరుగు చందన్ నాగ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ అవార్డుకు ఆవులయ్య ఎంపిక

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలం తెల్లగట్ల గ్రామానికి చెందిన డా.పొన్నెబోయిన ఆవులయ్య గత 16 సంవత్సరాల నుంచి మార్కాపురంలోని యస్‌వికేపి డిగ్రీ కళాశాల నందు అధ్యాపకుడిగా, ఎన్‌సిసి ఆఫీసర్‌గా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా, వైస్ ప్రిన్సిపాల్‌గా డా.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులను తీర్చిదిద్దుటలో తన విధులను నిబద్ధ తతో నిర్వహించారు.అనేకమంది పేద, మధ్యతరగతి విద్యార్థులను తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషించారు. యస్‌వికేపి కళాశాల నుండి ఎంతోమంది విద్యార్థులు పోలీస్, మిలటరీ విభాగాలలో యన్‌సిసి ద్వారా ఉద్యోగ అవకాశాలను పొంది ఉన్నారు. డాక్టర్ పొన్నెబోయిన ఆవులయ్యకు దక్షణాది ప్రైవేటు లెక్చరర్స్ టీచర్ సంస్థ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీ య ఉపాధ్యాయ దినోత్సవం ఈనెల 5న ఎంపిక చేయబడ్డారు. వారు ఈనెల 20న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అవార్డును ప్రధానం చేయను న్నారు. ఈ సందర్భంగా ఆవులయ్యను కళాశాల యా జమాన్యం అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యా ర్థులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా తెల్ల గట్ల గ్రామస్తులు కూడా వారి గ్రామానికి ఈ అవార్డు దక్కడం ఎంతో సంతోషంగా ఉన్నదని అభినందనలు తెలిపారు.



## ఎమ్మెల్యే వేగేశనను కలిసిన వెలుగు సిబ్బంది




కర్లపాలెం, మేజర్‌న్యూస్:కర్లపాలెం మండల సమాఖ్యకు సాధారణ బదిలీలో భాగంగా నూతనంగా వచ్చిన సీసీలు గణపవరం క్లస్టర్ కు పొన్నూరు నుంచి ఆర్ . శివ ప్రభ కర్లపాలెం క్లస్టర్ కు కాకుమాను నుండి సి హెచ్ .రాఘవులు మండలంలో భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏపిఎం ఎన్ .శ్రీనివాసులు రెడ్డి సిసి. కె. శివ కోటేశ్వరరావు అకౌంటెంట్ యం. లక్ష్మి స్థానిక ఎమ్మెల్యే నరేంద్రవర్మను మర్యాద పుర్వాకంగా కలిశారు.

## ఆర్డీవో సన్మానించిన తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన గ్లోరీయను మర్యాద పూర్వకంగా కలసిన యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్. ఆయనతోపాటు బీజేపీ మాజీ మైనారిటీ జిల్లా ప్రెసిడెంట్ షేక్ కరీముల్ల, పులిపాటి రమేష్, శీలం మల్లికార్జున రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా శాలువా, పుష్పగుచ్చాంతో సన్మానించడం జరిగింది. యానాదుల సమస్యలను పరిష్కరించివారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## విశ్రాంత జిల్లా రిజిస్ట్రార్‌చే స్త్రీ పాత్ర పై ఆధ్యాత్మిక ప్రవచనం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల శ్రీ భావపురి బ్రాహ్మణ సమాఖ్య వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రుల దసరా ఉత్సవాల్లో భాగంగా అన్నవరపు ఉన్నత పాఠశాల ఆవరణలో జరగుతున్న కార్యక్రమంలో విశ్రాంత జిల్లా రిజిస్ట్రార్ జి.మరళీకృష్ణ చే ఇతిహాసాలలో స్త్రీ పాత్ర గురించి ఆధ్యాత్మిక ప్రవచనం ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నది అని తెలియజేశారు బావపూరి బ్రాహ్మణ కార్యవర్గం. ఈ కార్యక్రమంలో శ్రీహరి ప్రకాష్, శ్రీనివాస్, శ్రీకాంత్, రామారావు, హరనాథ్ శర్మ, శ్రీరామ శర్మ, పవన్, సుబ్బరామయ్య, రావూరి నరసింహ వర్మ, తదితర సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ రూపంతో దీపోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్డు పాండురంగ స్వామి గుడి ఆవరణలోదుర్గాష్టమి పర్వది నాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం వేళ అమ్మవారి విశేష కుంకుమార్చన కార్యక్రమం అనంతరం కనక దుర్గమ్మ రూపంతో అమ్మవారి దీపోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. కార్యక్ర మంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి అమ్మని దర్శించారు. అనంతరం నీరాజన మంత్ర పుష్పాలు తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహిం చామని ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు తెలిపారు.

# ‘ఆడ’ పిల్లగా చూడొద్దు

- ఆడపిల్లను ‘ఆడ’ పిల్లగా చూడొద్దు మన ఇంటి కల్పవల్లిగా గుర్తిద్దాం
- అన్ని రంగాల్లో శరవేగంతో దూసుకెళ్తున్న ఆడపిల్లలు..
- ఈనెల 11న అంతర్జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా ప్రత్యేకం

బాపట్ల, మేజర్‌న్యూస్

ఆడ పిల్లను ‘ఆడ’పిల్లగా చూడొద్దు. మన పిల్లగా, మన కల్పవల్లిగా, మన ఇంటి సిరి గా మన ఆశయాలను, మన లక్ష్యాలను నెరవేర్చే ఆడపిల్లగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకుందాం. వారి హక్కులను వారికి కల్పిద్దాం ఈనెల 11వ తేదీన అంతర్జాతీయ బాలికా దినోత్సవ సందర్భంగా అందిస్తున్న ప్రత్యేకం

**ఏ రంగంలో చూసినా**

పురుషులకు ధీటుగా దూసుకెళుతున్నారు నేటి ఆడపిల్లలు. సమాజం పట్ల వారిలో ఆసక్తి ఏర్పడటం, లక్ష్య సాధన దిశగా ఆత్మ విశ్వాసం పెరగటం, కారణం ఏదైనా ఇప్పుడు ఆడపిల్లలు పురుషులతో సమానంగా అనేక రంగాల్లో ముందడుగు వేస్తున్నారు. తెలుగు అక్షర క్రమంలో అ.. అంటే అమ్మాయి ఆ ..అంటే ఆడపిల్ల. ఆడపిల్ల పుడితే ఆడపిల్లే గా అనే భావం నేడు కనిపించడం లేదు. ప్రతి ఇంట ఆడ పిల్లలనే ఎక్కువ శాతం మంది కోరుకుంటున్నారు. ఆడపిల్లలంటే అక్షరాలా బంగారు తల్లులు గా భావిస్తున్నారు. శోధన, సాధన, పరిశోధన, క్రీడా రంగాలతోపాటు, సాఫ్ట్ వేర్లు, ఇంజనీర్లు, డాక్టర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, యాంకర్లు ఇలా విభిన్న రంగాల్లో ఆడపిల్లలు ఇప్పుడు తమ సత్తా చాటుకుంటున్నారు. అయితే ఆడపిల్లల విషయంలో అనేక సందర్భాలలో అనేక విధాలుగా అన్యాయం జరుగుతూనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా తీసుకుంటే ఒక కోటి ఇరవై లక్షల మందికిపైగా 18 సంవత్సరాలు నిండకుండానే వివాహాలు చేసుకుంటున్నారు. దీనిపై తల్లిదండ్రుల్లో అవగాహన లేకపోవటంతో ఆడపిల్లల జీవితాలు ఇబ్బందుల్లో పడుతున్నాయి. చిన్నతనం లోనే గర్భందాల్చడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏటా మూడు కోట్ల 20 లక్షల అబార్షన్లు జరుగుతున్నాయని ఒక అంచనా. ప్రపంచవ్యాప్తంగా 13 కోట్ల మంది బాలికలు పాఠశాలలకు దూరంగా ఉంటున్నారు. 2030 నాటికి లింగవివక్షత రూపుమాపి బాలిక సాధికారత సాధించాలని ఐక్యరాజ్యసమితి లక్ష్యంగా పెట్టుకుంది. ఆడపిల్లలు అనేక రంగాల్లో ముందడుగు వేస్తున్నప్పటికీ కొన్ని సందర్భాల్లో ఆడ పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అందులో భాగంగానే



ప్రతి ఏటా అక్టోబర్ 11వ తేదీన అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరపాలని ఐక్య రాజ్య సమితి పిలుపునిచ్చింది. బాపట్లలోని బాలసదనం బాలికలకు రక్షణ కవచంలా చేయూతను అందజేస్తుంది. 1984 సంవత్సరంలో ఈ బాలసదనం ఏర్పాటయింది. ఒకటి నుండి 5వ తరగతి పిల్లలకు అవసరమైన ఉచిత విద్య భోజన సదుపాయాలను కల్పించడంతోపాటు పై తరగతులు చదివేందుకు వారికి అవసరమైన సంపూర్ణ సహకారాన్ని ఈ కేంద్రం అందజేస్తుంది. బాలసదనం సూపరిండెంట్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ బాలసదనంలో మొత్తం 70 బాలికలకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆడపిల్లలకు ఇక్కడ అన్ని వసతులు సమకూర్చడంతో పాటు వారి రక్షణకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. సేవా దృక్పథంతో ఏర్పాటైన బాలసదనం బాలికలకు కొండంత అండగా చేయూతను అందజేస్తోంది. ప్రభుత్వపరంగా బాలికలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతోపాటు ఇక్కడ పనిచేసే సిబ్బంది కూడా ఒక మంచి సేవా దృక్పథంతో బాలసదనం బాధ్యత తీసుకుంటున్నారు.

## మద్యం టెండర్ల ప్రక్రియను పటిష్టంగా నిర్వహిస్తాం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మద్యం టెండర్ల ప్రక్రియ పటిష్టంగా జరుగుతున్నదని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు తెలియ జేశారు. గురువారం వేమూరు ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా టెండర్ల దారులతో మాట్లాడారు.ప్రభు త్వం మద్యం టెండర్ల ప్రక్రియను పటిష్టంగా నిర్వహిస్తున్నదని,ఎటువంటి అవరోధాలకు తావు లేకుండా జరుగుతుందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 117 షాపులకు గాను 1350 మంది దరఖాస్తు చేసు కున్నారని,ప్రకాశం, బాపట్ల జిల్లాలలో పరిధిలోని మద్యం దుకాణాలకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతు న్నద న్నారు.ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగ రాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రేపటితో గడువు ముగియనుందని, దరఖాస్తు దారులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని కోరారు.14 న లాటరీ ద్వారా షాపుల ఎంపిక ప్రక్రియ జరుగుతుంద ని తెలిపారు. ఆయనతోపాటు సిఐ రవి,సిబ్బంది పాల్గొన్నారు.

## దేశానికి జమిలి ఎన్నికలు సముచితం కాదు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశానికి జమిలి ఎన్నికలు సరి అయిన విధానం కాదని దీని ద్వారా రాష్ట్రాల హక్కులకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని ప్రొఫెసర్ విశ్వనాథం పేర్కొన్నారు. గురువారం వేమూరులో విలేకరులతో మాట్లాడుతూ జెమిలి ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య భారతదేశంలో రాజ్యాంగం ద్వారా ఏర్పడి ఉన్న రాష్ట్రాల హక్కుల కు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో రాష్ట్రాలు పనిచేయాల్సి ఉంటుందని ఈ విధానం భారతదేశ రాజ్యాంగానికి విరుద్ధం అన్నారు.1952 తొలిసారి దేశంలో జమీలి ఎన్నికలు జరిగాయని గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుంటే సంకీర్ణ ప్రభుత్వాలు ఐదేళ్లు పరిపాలన చేసే అవకాశాలు తక్కువ ఉంటాయన్నారు.దీని ద్వారా ప్రాంతీయ పార్టీలు అస్తత్వాన్ని కోల్పోతాయని తెలియజేశారు. రాష్ట్రాల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని జెమినీ విధానాన్ని విరమించుకోవాల న్నారు. రాష్ట్రాల్లో ఉన్నటువంటి వేరే పార్టీ ప్రభు త్వాలను అదికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఇబ్బం దుల కు గురి చేసే అవకాశం కూడా ఉందన్నారు. ఈ విధానాన్ని ఇప్పటికే దేశంలోని అనేక పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని బిజెపి దాని అనుబంధ పార్టీలలో కొన్ని పార్టీలు మాత్రమే జమిలీ ఎన్నికలను కోరుకుంటున్నట్లు గుర్తు చేశారు.భారతదేశంలో ఇప్పటికే ఈవీఎం ఎన్నికల నిర్వహణపై పలు అనుమానాలు వ్యక్తపరుస్తూ వేరువేరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అయినటువంటి భారతదేశంలో బ్యాలెట్ ద్వారా ఎన్నికల నిర్వహణ జరగాలని అధిక శాతం ప్రజలు రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాను ప్రొఫెసర్ విశ్వనాథం గుర్తు చేశారు.

## పోలేరమ్మ తల్లి అలంకరణలో దుర్గమ్మ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని బసవన్నపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మ వారి దసరా నవరాత్రి ఉత్సవాలు బసవన్నపాలెం గ్రామ ప్రజల సహాయ సహకారములతో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారి దర్శనము భక్తులకు కనువిందుగా దర్శనం జరిగి ంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా దేవుళ్ళ ప్రతిరూపాల వేష ధారణ తన పరమావధిగా పెట్టుకున్న కళాకారుడు సీతారాంపురం గ్రామస్తుడు మండవ ఆంజనేయులు(అంజయ్య) దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ పోలేరమ్మ తల్లి వారి వేషధారణలో భక్తులను అలరించాడు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలైన నందిపాడు, సీతారాంపురం, కోవివారిపాలెం, ఇనమనమెల్లూరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు తీసుకొని శ్రీ పోలేరమ్మ తల్లి కరుణా, కటాక్షములు అందుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గాదె మధుసూదన్ రెడ్డి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ నందు తన అభిమాని వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులు వంశీ సంధ్య లను ఆశీర్వదించిన బాపట్ల నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూధన రెడ్డి. వెంట గోవతోటి విజయ్, డేగల రవి రెడ్డి, కుంచల కిరణ్ కుమార్ రెడ్డి, గాదె గోపిరెడ్డి, అలవల అశోక్ రెడ్డి,పులి దినేష్ రెడ్డి, దొంతి రెడ్డి గోపిరెడ్డి, గాదె యువసేన తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించాలి: జి రఘునాథరెడ్డి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోనీ స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఆదేశించారు. బాపట్ల పురపాలక సంఘ కమిషనర్ జి రఘునాథరెడ్డి. పురపాలక సంఘం మెప్మా విభాగ అధికారులతో మునిసిపల్ కమీషనర్ జి. రఘునాధ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సీఎంఎం, ఆర్‌పి,లు పాల్గొన్నారు.

## జల వనరుల సంరక్షణ రేపటి భావితరాల భవిష్యత్తు

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి నీటి బిందువుని ఒడిసి పట్టుకుంటేనే జల వనరులను సంరక్షించు కోగలమని రాష్ట్ర జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శంభునాథ్ గుప్తా తెలిపారు. ఎనిమిది రాష్ట్రాలలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఢిల్లీ నుంచి గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. జల వనరులను ఇప్పుడు సంరక్షిం చుకుంటేనే భావితరాలకు నీటిని అందించగల మని రాష్ట్ర జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అన్నారు. జల శక్తి అభియాన్ కార్యక్రమాన్ని నవంబర్ 30వ తేదీ వరకు భారత దేశమంతా నిర్వహిస్తుందన్నారు.

## మద్యం పాలసీలో ఎలాంటి బెదిరింపులకు ఆస్కారం లేదు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మద్యం పాలసీలో ఎలాంటి బెదిరింపులకు ఆస్కారం లేదని నిర్భయంగా మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకోవాలని ఏఈఎస్ దాసరి బాలయ్య తమ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసే విషయంలో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ప్రతి ఒక్కరూ టెండర్లకు అర్హులేనని నిర్భయంగా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం టెండర్లు వేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం లిక్కర్ పాలసీని విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. షాపు దక్కితే ప్రశాంతంగా వ్యాపారం చేసుకోవచ్చని అలాగే ఒక షాపుకు 10లోపు అప్లికేషన్లు వస్తే ప్రభుత్వం మరలా రీ-నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉందని, వ్యాపారులు ఎటువంటి భయభ్రాంతులకు గురికావలసిన అవసరం లేదని స్వచ్ఛందంగా వ్యాపారాలు చేసుకోవచ్చని టెండర్లలో ఆసక్తి ఉన్నవాళ్లు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.

## సర్పంచ్ సుశీల దశదిన కర్మలో ఎంపీపీ విజయ, మాజీ ఎంపీపీ అనిత



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పీ.తక్కెళ్ళపాడు సర్పంచ్ ఆలూరి సుశీల దశదిన కర్మ గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బుడంగుంట విజయ, మాజీ ఎంపీపీ అనిత పాల్గొన్నారు. వీరితోపాటు సంతనూతలపాడు, సర్పంచులు దర్శి నాగమణి, ఎం.శైలజ, ఎంపీటీసీ నల్లూరి రాధా కుమారి, వైస్ ఎంపీపీ ఎం.సులోచన, మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, మాజీ సర్పంచులు బండారు లక్ష్మీనారాయణ, నువ్వుల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బొల్లినేని మధుసూదన్ రావు, నాయకులు చలపతిరావు, శ్రీనివాసరావు, వైసిపి నాయకులు శివరామయ్య, మండవ వెంకటనారాయణ, ఎం.అమర్నాథ్, కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది పాల్గొని సుశీల చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు సర్పంచ్ సుశీల భర్త ఆలూరి వెంకటేశ్వర్లు, కుమారుడు లక్ష్మీనారాయణలకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 24 మద్యం షాపులకు 276 దరఖాస్తులు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల సర్కిల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 24 మద్యం షాప్‌లకు ఇప్పటి వరకు 276 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరావు పేర్కొన్నారు. చీరాల మున్సిపాలిటీలో-8 మద్యం దుకాణాలు, అదేవిధంగా చీరాల రూరల్‌లో-6, వేటపాలెం-5, చిన్నగంజాం-3, కారంచేడులో-2 మద్యం దుకాణాల ఉన్నాయన్నారు. ఈ నెల 11తేది వరకు గడువు ఉందని ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# యధేచ్ఛగా అనుమతి లేని మందు విక్రయాలు



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న బాలాజీ మెడికల్ షాపులో అనుమతి లేని మత్తు పదార్థాల డ్రగ్స్ కలిగిన టాబ్లెట్లు, కాలం చెల్లిన సిరఫ్‌లు విక్రయిస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కేవలం వస్తున్నారు చూస్తున్నారు వెళ్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం చెందుతున్నారు. ఇటీవల నదిమ్ అనే యువకుడు తన 14 నెలల కూతురికి జలుబు, దగ్గు ఉంది అని ఓ సిరప్ కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి పాపకు ఆ సిరప్ వేసే క్రమంలో ఎక్స్పైరీ డేట్ చూడగా అది కాలం చెల్లి దాదాపు మూడు నెలలు అయిందని అది గమనించిన బాధితుడు షాపు వద్దకు చేరుకొని బాలాజీ మెడికల్ స్టోర్ యజమానిని ప్రశ్నించగా ఆగ్రహానికి లోనైనా యజమాని అతనిపై దురుసుగా ప్రవర్తించడంతో అతను మీడియాను సంప్రదించాడు. అంతేకాకుండా డ్రగ్స్ అధికారులకు లిఖితపూర్వక కంప్లైంట్ ఇచ్చాడు. ఆ కంప్లైంట్ మెరుకు డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సంధ్య కంభం బాలాజీ మెడికల్ షాప్ కి చేరుకొని తనిఖీలు చేపట్టారు. దానిపై మీడియాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గోప్యంగా తనిఖీ చేసి గోప్యంగా వెళ్లిపోయింది. దీంతో స్థానికులు అధికారులకు భారీగా ముడుపులు అందాయని అందుకే గోప్యంగా తనిఖీలు చేపట్టి నామమాత్రంగా వెళ్లిపో యారని గుసగుసలాడుకుంటున్నారు. గతంలో కూడా అను మతి లేని మత్తు టాబ్లెట్స్ విక్రయించడంపై పది రోజుల పాటు షాప్‌ని సీజ్ చేసిన అధికారులు కేవలం ఆరు రోజులకే షాప్ మళ్లీ ఓపెన్ చేయడం ఎక్స్పైరీ డేట్ అయిన సిరప్ అమ్మిన చర్యలు తీసుకపోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీ స్తుంది. జిల్లా అధికారులు స్పందించి క్షుణ్ణంగా పరిశీలించి షాప్ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత బాధితులు కోరు తున్నారు. కేవలం అధికారులు నామమాత్రపు తనిఖీలు చేప ట్టడంతో పట్టణవాసులు తీవ్ర ఆగ్రహానికి లోనవుతున్నారు. అధికారులు ఎందుకొస్తున్నారో ఎందుకు వెళ్తున్నారో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయని గ్రామ ప్రజలు అంటున్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉద్యోగాల ఖాళీలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: కేజీబీవీలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగినది. త్రిపురాంతకం కేజీబీవీ పాఠశాల నందు కుకింగ్ హెల్పర్ పోస్ట్ ఒకటి, స్వీపర్ పోస్ట్ ఒకటి, స్కావెంజర్ పోస్ట్ ఒకటి, మొత్తము మూడు పోస్టులు ఖాళీగా ఉన్నవి అని కేజీబీవి ప్రిన్సిపాల్ వసుమతి తెలిపారు. ఈ పోస్టులకు సంబంధించి దరఖాస్తు చేసుకునే వారికి ఎటువంటి విద్యార్హత అవసరం లేదు. వయసు నిర్ధారణ కొరకు బర్త్ సర్టిఫికెట్ గాని, స్కూల్ టిసి గాని, ఆధార్ సర్టిఫికేట్ గాని పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది. నైట్ వాచ్మెన్ పోస్టులకు ఏడవ తరగతి విద్యార్హత అవసరం. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు ఈనెల 15వ తేదీ లోపు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అప్లికేషన్ ఇవ్వవలెను అని, 15వ తేదీ వరకు వచ్చిన అప్లికేషన్లన్నీ సరి చూసి 16వ తేదీ జిల్లా కార్యాలయానికి పంపించడం జరుగుతుందని, ఆసక్తిగలవారు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఈనెల 15వ తేదీ లోపు దరఖాస్తులు అందజేయవలసిందిగా మండల విద్యాశాఖ అధికారులు కే.తులసి మల్లికార్జున నాయక్, తేలుకుట్ల రాజశేఖర రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు, అంతేకాకుండా 1-07- 2024 నాటికి 18 సంవత్సరాలు పైబడి 42 సంవత్సరాల లోపు ఉన్న వాళ్లు అర్హులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీలకు 47 సంవత్సరాల లోపు, డిఫరెంట్ లీఏబుల్డుకు 52 సంవత్సరాల లోపు, ఎక్స్ సర్వీస్ ఉమెన్‌కు 45 సంవత్సరాల లోపు, వయసు ఉన్న వారు అర్హులు అని తెలిపారు.

# ప్రభుత్వ వంట నూనె కేంద్రాలను ప్రారంభించిన ఆర్డీవో అఖిల



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వంటనూనె స్పెషల్ కౌంటర్లను చీరాల ఆర్డీవో దేవరకొండ అఖిల ప్రారంభించారు. వంట నూనెల ధరలు అనూహ్యంగా పెరగడంతో ఆయిల్ ట్రేడర్లతో చర్చించి పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ పేద ప్రజలకు సరళమైన ధరలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. కేంద్రాల ద్వారా పామాయిల్ రూ.115లు అదేవిధంగా సన్ ఫ్లావర్ రూ.125లు లభిస్తుందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గోపికృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు విజయకుమార్ షష్టిపూర్తి వేడుకలు



రేపల్లే, మేజర్‌న్యూస్: నిజం నిప్పులాంటిది పాత్రికేయ రంగంలో అలుపెరగని పోరాటం చేస్తూ సమాజంలోని సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కై అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరిస్తూ నిరంతరం తన కలముతో నిజాలు రాసే పాత్రికేయులు వేమూరి విజయ్ కుమార్ సేవలు అభినందనీయమని రేపల్లె ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాగోలు బాబురావు అన్నారు. రేపల్లె పట్టణానికి చెందినపాత్రికేయుడు విజయకుమార్ దంపతుల షష్టిపూర్తి మహోత్సవం గురువారం పట్టణంలోని వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రేపల్లె లైన్స్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ సుబ్రహ్మణ్యం,రేపల్లె రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎం ఎం సక్సేన, మదర్ తెరిసా మహిళ యునెస్కో క్లబ్ కన్వీనర్ దాసరి. ఝాన్సీ లక్ష్మి, ఎం శ్రీనివాసరావు, పోలూరు సుబ్బారావు, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రోశయ్య, రేపల్లె ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాగోలు బాబురావు, ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావులు దంపతులను దుశ్శాలువా తో సన్మానించి మెమెంటోను అందజేశారు. ఆర్టీసీ యూనియన్ నాయకుడు సుబ్బారావు దంపతులు, ప్రింట్ మీడియా ప్రతినిధులు, విజయకుమార్ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఘనంగా సత్కరించారు

## కనకదుర్గమ్మకు విశేష పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం కొత్తనందయపాలెం గ్రామంలోని శ్రీ దుర్గా మల్లేశ్వర దేవాలయంలో శరన్న వారాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వస్తున్నారు.అమ్మవారికి శ్రీ చక్ర అభిషేకం, పూలతో పుష్ప అర్చన ,ప్రసాద విని యోగం కార్యక్రమాలను ఎట్రా రంగారెడ్డి దీపికా దంపతులు నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పూజారి మాజేటి శ్రీనివాస శర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహకులు కావూరి ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావి రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్యకి టీడీపీ నాయకులు ఘన నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపల్లె పంచాయితీ లక్ష్మి నారాయణ పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త తమ్మిశెట్టి వెంకటయ్య మృతి చెందారు. ఆయన మృత దేహాని దర్శి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు, దర్శి నగరపంచాయితి చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య సందర్శించి నివాళ్ళు అర్పించారు. ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, గొర్రె సుబ్బారెడ్డి, అంబటి గోవిందరెడ్డి, వెలుగోటి వెంకటేశ్వరరెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## దేవస్థానంకు వస్తువులు బహుకరించిన దాతలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానమునకు అద్దేపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు-ధర్మపత్ని నిర్మలాదేవి ఏ.సి ని బహుకరించారని దేవస్థాన అధ్యక్షులు తమన్న రమేష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామా నికి చెందిన స్వర్గీయ మద్దుల భాస్కరన్ జ్ఞాపకార్థం ధర్మపత్ని ఉద యశ్రీ, కుమారుడు సోమశేఖర్-ధర్మప త్ని రోహితలు దేవస్థానమునకు సీలింగ్ చేయిం చారన్నారు. వారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ దేవస్థానం తరపున చిరు సత్కారం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంటల్ సాంబశివరావు,బూర్లె కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు తొలగించవద్దని గ్రామస్తుల ఆందోళన



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఈపూరుపాలెం గ్రామస్తులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈపురుపాలెం ఆంజనేయ స్వామి ఆలయం వెనుక వైపు 40 ఏళ్లగా నివాసం ఉంటున్న తమకు ఇళ్లు ఖాళీ చేయమని పంచాయతీ అధికారులు నోటీ సులు ఇవ్వడం బాధాకరమన్నారు. పంచాయతీ కార్యదర్శి ఉద్దేశపూర్వకంగా తమను టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. అనంతరం ఈవోఆర్డీ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వరరావు, కుమారి, రూతమ్మ, దేవసహాయం, లక్ష్మీ, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్య నైపుణ్యాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలో ని గుంటుపల్లి కస్తూర్బా బాలికల వసతి గృహ పదో తరగతి విద్యార్థులను గురు వారం మార్టూరు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా వృత్తి విద్య నెపుణ్యాలు మెరుగు పరుచుకునేందుకు 12రోజుల పాటు విద్యార్థులకు అవసరమైన శిక్షణ కార్య క్రమాలు నిర్వహించనున్నారు. అయితే లెర్నెట్ స్కిల్స్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పనితీరు, కుట్లు అల్లికలు గురించి తెలి పా రు.విద్యార్థులకు ఉషా టైలరింగ్ శిక్షణ సంస్థ అందిస్తున్న టైలరింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్య నెపుణ్యాలను ప్రధాన ఉధ్యా యు రాలు కె.సరళకుమారి, వృత్తి విద్య సహాయకురాలు కె.శిరిష, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన మద్యం పాలసీ ప్రభుత్వ ఉద్దేశ్యం



**సహాయ ఎక్సైజ్ సూపర్నెంట్ వెంకటేశ్వరరావు**

**నియోజకవర్గంలోని 23 దుకాణాలకు 267దరఖాస్తులు రాక**

**అత్యధికంగా జే పంగులూరు .. అత్యల్పంగా సంతమాగులూరు**

అద్దంకి మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మెరుగైన మద్యం విధానాన్ని అవలంభించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని బాపట్ల జిల్లా సహాయ ఎక్సైజ్ సూపర్నెంట్ బి. వెంకటేశ్వరరావు అన్నారు. అద్దంకి ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆయన గురువారం సాయంత్రం సందర్శించారు. అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024 నుండి 26 వరకు టెండరు పద్ధతిలో దుకాణాలను కెటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఏడు రాష్ట్రాల్లో మద్యం విధానాలను పరిశీలించారన్నారు. ఈనేపథ్యంలో అక్టోబరు ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలో ప్రైవేటు మద్యం దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రతిపాదించడం జరిగిందని అయితే కొంతమేర అలస్యం అయినట్లు చెప్పారు. శుక్రవారం రాత్రి ఏడు గంటల వరకు దరఖాస్తుల స్వీకరణకు అవకాశం ఉందన్నారు. ఔత్సాహికులు నిర్దేశించిన రుసుముతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఉపకమిషనర్ హేమంత్ నాగరాజు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్నీ ఎక్సైజ్ కార్యాలయాల్లో దరఖాస్తుల ప్రక్రియను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు అద్దంకి నియోజకవర్గ పరిధిలోని 23 దుకాణాలకు గాను 267 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. అద్దంకి.పట్టణం. గ్రామీణంలో ఐదు దుకాణాలకు 63, బల్లికురవ 4 దుకాణాలకు 37, కొరిశపాడు నాలుగు దుకాణాలకు 62, జే.పంగులూరు 3 దుకాణాలకు 56, సంతమాగులూరు 5 దుకాణాలకు 36 దరఖాస్తులు చొప్పున మొత్తం 267 అందినట్లు చెప్పారు. శుక్రవారం సాయంత్రం వరకు మరో 200 దరఖాస్తులు అందే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ సి ఐ ఏ. భవానీ. ఎస్సైలు ఎస్. హర్షవర్ధనరెడ్డి, జే. వెంకటేశ్వరు ఉన్నారు.

## మద్రాస్‌లో సాంసంగ్ కంపెనీలో కార్మికులను డిమాండ్లు పరిష్కరించాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: మద్రాస్‌లో సాంసంగ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులను సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కర్నూల్ రోడ్ ,పవర్ ఆఫ్ ఎదురు సాంసంగ్ షోరూం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు నగర కార్యదర్శి టి. మహేష్ అధ్యక్షుడు సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ గత నాలుగు వారాల నుండి మద్రాస్ లో సాంసంగ్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె కార్యక్రమం చేపడుతున్న చేపట్టడం జరిగింది, వారి సమస్యలు పరిష్కరించాలని సాంసంగ్ యాజమాన్యం పరిష్కరించుకుపోగా కార్మికుల్ని భయాందోళనకు గురిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మద్రాస్‌లో సాంసంగ్ కంపెనీ కార్మికుల పోరాటానికి గత మూడు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు కమిటీలు వాళ్ళు పోరాటానికి నిరసన వ్యక్తం చేస్తున్నారు. వాళ్ళ మద్దతుకి కూడుకొడుతున్నారు ఇప్పటికైనా అక్కడున్న రాష్ట్ర ప్రభుత్వం, శాంసంగ్ యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం ఐక్యం చేసి ఆందోళన పోరాటం ఉధృత చేస్తావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అయ్యప్ప రెడ్డి, మెడికల్ రిప్స్ యూనియన్ ఒంగోలు బ్రాంచ్ అధ్యక్షులు సిహెచ్ చిరంజీవి, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ జిల్లా నాయకులు నాగేశ్వరావు, సిఐటియు నగర ఉపాధ్యక్షులు జి. రమేష్, కొర్లపాటి శ్రీనివాసరావు, ఎస్‌డి హుస్సేన్, మున్సిపాలిటీ యూనియన్ నాయకులు ఎం. బాబు, ఆర్. రాములు, ఆర్. శ్రీనివాసరావు, జి. అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బియ్యం కేంద్ర క్యాబినెట్ నిర్ణయం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని బిజెపి మండల కన్వీనర్ సురవరం గండివీరారెడ్డి మాట్లాడుతూ 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం కేంద్ర కేబినెట్ నిర్ణయం చేసుకున్నందుకు మోడీకి అభినందనలు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం, ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పీఎం జీకేఏ వై.పీఎంజైకేతోపాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించిందన్నారు. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ.17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. పీఎంజీకేఏవైతోపాటు పలు కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఆయన తెలిపారు.

## కేజీబీజీలో నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాసులు ఆహ్వానం:ఎంఈఓ



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో గల మండల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఖాళీగా ఉన్న రెండు పోస్టులకు ఈనెల 15వ తేదీ లోపు అర్హులైన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మండల ఎంఈఓ వస్త్రా నాయక్ గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. దరఖాస్తు చేసుకోను కలిసిన వారు వంట మనిషి పోస్టుకు దరఖాస్తు చేసుకోదలచిన వారు ఎలాంటి విద్యా అర్హతలు లేకుండా 45 సంవత్సరాల లోపు ఉండి మండలనికి చెందినవారై ఉండాలి. అలాగే రాత్రి వాచ్మెన్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోదలచిన వారు కనీసం ఏడో తరగతి వరకు విద్యావంతులై ఉండాలి 45 సంవత్సరాలు కలిగి ఉండాలని ఎంఈఓ వస్త్రా నాయక్ తెలిపారు.

## ఈ-పంట నమోదును ఆర్డీవో కేశవర్ధనరెడ్డి తనిఖీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల వ్యవసాయ సిబ్బంది నమోదు చేసిన ఈ-పంటకు సంభందించి పంట భూములను అదేవిధంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో ఇటీవల అసైన్డ్ భూముల ఫ్రీహోల్డ్ రికార్డుల పరిశీలనను కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధనరెడ్డి తనిఖీ చేశారు. గురువారం మండలంలోని పెదగోగులపల్లె రెవెన్యూలో ఈపంట నమోదు చేసిన రికార్డుల పరంగా క్షేత్రస్థాయిలో పంటభూములను ఆర్డీవో పరిశీలించారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయంలో ఇటీవల ఫ్రీహోల్డ్ చేసిన అసైన్డ్ భూముల రికార్డుల పరిశీలన చేస్తున్న విధానాన్ని ఆర్డీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ జి.కేశవర్ధనరెడ్డి వెంట తహశీల్దార్ డి.మంజు నాధరెడ్డి, ఏవో రాధ, రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

## హెూమ పూజల్లో భైరవకోన మాజీ చైర్మన్ సిద్దురమణారెడ్డి దంపతులు



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం జరిగిన హెూమపూజల్లో భైరవకోన ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ సిదు ్దరమణారెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం మహిషాసురమర్ధని అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని హెూమపూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు మాజీచైర్మన్ సిద్దు రమణారెడ్డి దంపతులను స్వామివారి పట్టువస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## మూల నక్షత్రం విశిష్టతపై పొన్నూరు ప్రసంగం



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా వాక్కుల తల్లి సరస్వతి మాత జన్మనక్షత్రం అయిన మూల నక్షత్రం పరమపవిత్రమైందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. మూలనక్షత్రాన్ని పురస్కరించుకొని మూలనక్షత్రం విశిష్టతపై ప్రసంగించారు. అమ్మ అనుగ్రహంతో మహాకవి కాళిదాసు, తెనాలి రామకృష్ణ కవి, మూకశంకరులు జగద్విఖ్యాతమయ్యారన్నారు. కేశవస్వామి పేటలోని చెన్నకేశవస్వామి దేవస్థానంలో మంత్రిప్రగడ నరసింహారావు స్మృత్యర్థం, మంత్రి ప్రగడ ఆధ్యాత్మిక పీఠం వారు ఏర్పాటు చేసిన త్రయాత్మిక ఉపన్యాసయ్జ్ఞం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులుని నిర్వాహకులు మంత్రి ప్రగడ వెంకట సత్య ప్రసాద్, ఈ.ఒ రావెళ్ళ శివంకర్ స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం అందచేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య గాయకులు ఐ.మురళీకృష్ణ, సాహితీసుధ ప్రధానకార్యదర్శి పాలూరి శివప్రసాద్, జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య అధ్యక్షురాలు ఎల్చూరి అనంతలక్ష్మి, ఓరుగంటి ప్రసాద్, జానకీరాం, మామూర్తి పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి అలంకరణలో అనఘాలక్ష్మి అమ్మవారు



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నందుగల ధన్వంతరి దత్త పాదుకాక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 8వ రోజు గురువారం అనఘాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ ధన్వంతరీ దత్తాత్రేయ స్వామి వారికి శ్రీ ఉమా సహిత సచ్చిదానందేశ్వరస్వామి వారికి క్షీరాభిషేకం, ప్రాతఃకాల షోడశోపచార పూజ, మాధ్యాహ్నిక షోడశోపచార పూజ, మహా నివేదన నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం శ్రీ చక్రసహిత శ్రీ అనఘాలక్ష్మి అమ్మవారికి, ప్రదోషకాలార్చన, షోడశోపచార పూజ, శ్రీలలితా సహస్రనామం, త్రిశతి, దేవి ఖడ్గమాల పారాయణ సామూహిక కుంకుమార్చన,రాత్రి 9 గంటలకు నివేదన, నీరాజన మంత్రపుష్పం, శ్రీ దత్త కాగడ హారతి, ఊయల సేవ, తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. ఉత్సవాలలో 8వ రోజు గురువారం అమ్మవారిని శ్రీ దుర్గాదేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహకులు నాగసూరి హనుమత్ ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## శ్రీ దుర్గాదేవి అలంకరణలో శ్రీ వాసవీ అమ్మవారు



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవాలయములో 53వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా 8వ రోజు గురువారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 53వ దసరా నవరాత్రుల సందర్భంగా 53 కిలోల లడ్డుని ఊటుకూరు సుబ్బరామయ్య అండ్ బ్రదర్స్, 18 కిలోల లడ్డుని కొత్తమాసు రూపాస్ భాజా భజంత్రీలుతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకవచ్చి అమ్మవారికి సమర్పించారు. సాయంత్రం అమ్మవారు శ్రీ దుర్గాదేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను పాలకమండలి చైర్మన్ ఊటుకూరు రామకోటేశ్వరరావు, కార్య నిర్వాహక అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి హనుమంతరావు, కోశాధికారి నేరెళ్ల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోకూరి శ్రీనివాసరావు నేతృత్వంలో సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## రతన్ టాటా మృతికి రోటరీ నివాళి

అద్దంకి మేజర్‌న్యూస్: పద్మవిభూషణ్ రతన్ టాటా మృతి భారత దేశ పారిశ్రామిక రంగానికి తీరని లోటని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అన్నారు. ఆయన సంపాదించిన సంపదలో ఎక్కువ భాగం దేశ ప్రజల కొరకు ఖర్చు చేశారని, విలువలు తో కూడిన పారిశ్రామిక వేత్తని, భారత ప్రభుత్వం కూడా పద్మ విభూషణ్ అవార్డు తో సత్కరించినదని రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి అధ్యక్ష, కార్యదర్సులు చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియచేసారు.





# వెంకన్న సన్నిధిలో మాగుంట కుటుంబం

ఒంగోలు, మేజర్‌న్యూస్: గురువారం ఉదయం తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన సతీమణి గీతాలతారెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి వారి సతీమణి చందనారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యాపార దిగ్గజం రతన్ టాటా మృతికి మాగుంట సంతాపం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ టాటా సంస్థల చైర్మన్, పద్మ విభూషణ్ రతన్ టాటా మృతికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి సంతాపం తెలియజేశారు. రతన్ టాటా అనారోగ్య కారణంతో మృతి చెందడం ఎంతగానో కలచి వేసింది. ఎన్నో లక్షల మందికి జీవనోపాధి కల్పించిన గొప్ప వ్యక్తి. అలాంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుచూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేసినట్లు తెలిపారు.




# దుర్గాదేవి అలంకారంలో వల్లూరమ్మ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగినది. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీవల్లూరమ్మ అమ్మవారు ఎనిమిదవ రోజు శ్రీదుర్గాదేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# కనకదుర్గ అలంకరణలో అమ్మవారు



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక ఆనంద ఆశ్రమంలో కొలువైన ఈశ్వరి దేవి అమ్మవారుదేవి శరన్నవరాత్రుల భాగంగా ఎనిమిదవ రోజుఈశ్వరి మహాదేవి కనక దుర్గ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజారి మణిబాబు శర్మ అమ్మవారికి గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామికి పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి కుంకుమార్చనలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందజేయగా ఉభయ దాతలు, పెద్దన్నపాలెం గ్రామ వాస్తవ్యులు సింగిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సుబ్బమ్మ దంపతులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

# చెంచుల అభివృద్ధికి ప్రభుత్వాలు పెద్దపీట





**జీవన ప్రమాణాలు పెంపుకు ప్రత్యేక చర్యలు**

**ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**బాల ప్రకాశ భవన్‌ను ప్రారంభించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: చెంచుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా పేర్కొన్నారు. యర్రగొండపాలెం మండలం, గింజివారిపల్లె పంచాయతీ, అల్లిపాలెం చెంచు గూడెంలో సార్డ్స్ ఆధ్వర్యంలో 26 లక్షలతో నిర్మించిన బాల ప్రకాశ భవనంను గురువారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల ప్రకాశ భవనం పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంత చెంచుల విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు సార్డ్స్ సంస్థ కృషి అభినందనీయమన్నారు. చెంచుల జీవన ప్రమాణాలు అభివృద్ధి పరచడానికి, వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జన్ మన్ కార్యక్రమం కింద అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నదన్నారు. అల్లిపాలెం చెంచు గూడెం లో పర్యటించడం జరిగిందని, పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని గ్రామస్తులు కోరడం జరిగిందని, అలాగే విద్యార్థులు చదువుకునేందుకు వసతి గృహం ను ఏర్పాటు చేయాలని గూడెం ప్రజలు కోరడం జరిగిందని తెలిపారు. గూడెం ప్రజలు తెలిపిన సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అల్లిపురం చెంచుగూడెం వాసులు పలు సమస్యలను జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకొనివస్తూ వినతులను సమర్పించడం జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్, కుడుముల బయన్న ఇంటిని సందర్శించి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మాకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని, అలాగే మా పిల్లలు చదువుకునేలా వసతి గృహం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాన్ని, న్యూట్రి గార్డెన్‌ను పరిశీలించడం జరిగింది. కలెక్టర్ వెంట ఎంపిడిఓ శ్రీనివాస రావు, తహశీల్దార్ బాల కిషోర్, చైల్డ్ బిలీవ్ సంస్థ కంట్రీ డైరెక్టర్ నాన్సీ, సార్డ్స్ పిడి సునీల్ కుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ పద్మ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిపోర్టులు జాప్యం

**తహశీల్దార్లపై కలెక్టర్ మురళికి నీలం ఫిర్యాదు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ ఎస్టీ కేసుల్లో తహసిల్దార్లు రిపోర్టులు పంపడం లేదని, కలెక్టరేట్ సిబ్బంది రిలీఫ్ ఫైళ్ళు సర్క్యులేట్ చేయటంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ మురళీకి ఫిర్యాదు చేశారు. గురువారం నీలం నాగేంద్రరావు కలెక్టర్ వెంకట మురళీని కలసి ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫైళ్ళ జాప్యంపై మాట్లాడారు. తేదీ 29-02-2024న కర్లపాలెంలో హత్యకు గురైన ఎస్టీ యానాది కులస్తుడు చల్లా పిచ్చయ్య కేసులో తహసిల్దార్ నేటికీ రిపోర్టు పంపలేదన్నారు. హతుడు పిచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించి, కలెక్టరేట్కు రిపోర్ట్ పంపాల్సిన తహసిల్దార్ విధి నిర్వహణలో అలసత్వంతో ఉన్నారన్నారు. చల్లా పిచ్చయ్య కుటుంబ సభ్యులు రిలీఫ్ కోసం కలెక్టర్కు అర్జీ పెట్టుకుంటే, రిపోర్టు పంపాలని కలెక్టరేట్ కోరినా తహసిల్దార్ స్పందించలేదన్నారు. చల్లా పిచ్చయ్య హత్య కేసులో పోలీసులు 18 రోజులకే ఛార్జ్ షీట్ వేశారని, అయితే తహసిల్దార్ రిపోర్టు రాని కారణంగా రిలీఫ్ ఫైలు పెట్టడం లేదన్నారు. హత్య కేసులోనే 7 నెలలు దాటినా రిపోర్టు పంపడం లేదంటే, మిగిలిన కేసుల్లో రెవిన్యూ నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకో వాలని నాగేంద్ర కలెక్టర్‌ని కోరారు. ఎస్సీ ఎస్టీ మంత్లీ స్పెషల్ పెన్షన్లను 2024 ఏప్రిల్ వరకూ శాంక్షన్ చేశారని, అయితే ప్రభుత్వం నుంచి బాధితుల అకౌంట్లో నగదు జమ కాలేదన్నారు. నాగేంద్ర చెప్పిన అంశాలను నోట్ చేసుకున్న జిల్లా కలెక్టర్ మురళి సిసెక్షన్ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సి సెక్షన్ ఉద్యోగుల పనితీరుపై సమీక్షించాలని డిఆర్‌ఓను ఆదేశిం చారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ పైళ్లను త్వరగా క్లియర్ చేయాలని, ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంత రిలీఫ్ అవసరమో అంచనాలు తయారు చేసి తనకు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ మురళి డిఆర్‌ఓను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మురళిని కలిసిన వారిలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, రాష్ట్ర గిరిజన బహుజన సంఘం అధ్యక్షుడు గంటా సుబ్బారావు, దళిత నాయకులు కాకుమాను రవి తదితరులు ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి**

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను గురువారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, ఆహారం విషయాలపై ఆరా తీశారు. డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించి దూర ప్రాంత ప్రజలకు పగటిపూట వైద్యం అందే విధంగా చూడాలని వైద్యుని సూచించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి వైద్యులు, సిబ్బంది ఎంతమంది ఉండాలి ఎంతమంది ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సిబ్బంది కొరత ఉన్నట్లయితే పై అధికారులతో మాట్లాడి వారి నియామకానికి కృషి చేస్తానని తెలిపారు. పేదల వైద్య విషయంలో రాజీ పడవద్దని ఆస్పత్రి సూపర్నెంట్ శకుంతలకి ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరు పట్టణానికి చెందిన బొగ్గవరపు నరసింహులు ఆసుపత్రిలోని వైద్య పరికరాల కొనుగోలుకు రూ.2లక్షలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో పేదలకు అందించే వైద్యం విషయంలో వ్యాపారస్తులు ప్రముఖులు, ముందుకు వచ్చి ఆస్పత్రి అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, వడ్డెళ్ళ రవిచంద్ర, అల్లం వెంకటేశ్వర్లు, మధిర మధు, మురారి శెట్టి సుధీర్, ఆసుపత్రి సిబ్బంది, ఇతర నాయకులు పాల్గొన్నారు.





# పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్‌రావు సేవలు మరువలేనివి: మాజీ ఎంపీపీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి పంచాయతీ కార్యదర్శిగా ఉన్నం రామ్మోహన్రావు గత ఐదు సంవత్సరాలుగా ఈ గ్రామంలో జరుగుమల్లి ప్రజలకు పంచాయతీ సేవలు అందించారు అయితే ఐదు సంవత్సరాలు అయినందున బదిలీపై సంతనూతలపాడు మండలం చిలకపాడు గ్రామం బదిలీపై వెళ్తున్న రామ్మోహన్రావుకు గురువారం సాయంత్రం జరుగుమల్లి పంచాయతీ కార్యాలయంలో వీడ్కోలు సభ కార్యక్రమం ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ కె.పున్నారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీఎంపీపీ బెల్లం సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన పంచాయతీ కార్యదర్శిగా వచ్చిన రామ్మోహన్ రావు ఈ గ్రామపంచాయతీలో గ్రామంలో ప్రజలతో పార్టీ కార్యకర్తలతో మమేకమై గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన వ్యక్తి మన రామ్మోహన్ రావు అని చెప్పొచ్చని మాజీఎంపీపీ బెల్లం సత్యనారాయణ తెలిపారు. అనంతరం సన్మానం గ్రహీత రామ్మోహన్రావుకు ఘనంగా జరుగుమల్లి ప్రజలు శాలువతో పూలదండతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.పున్నారావు, ఉపసర్పంచ్ డి.అనిల్‌కుమార్‌రెడ్డి, గ్రామ పెద్దలు డి.సుబ్బారెడ్డి, డి.శంకర్ రెడ్డి, కే.ప్రశాంత్ రెడ్డి, సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ శివ పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆవులమంద గ్రామ పంచాయతీ లోని నాంచారపురం గ్రామంలో గురువారం కురిచేడు మండల ప్రాథమిక వైద్యశాల వారు మెడికల్ క్యాంపు ఫీవర్ సర్వేని డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రవితేజ ఆధ్వర్యంలో జరిగింది. ఈ క్యాంపులో నాంచారపురం గ్రామం లోని ఇంటింటికి తిరిగి జ్వరం కలిగిన వారిని పరిశీలించగా జ్వరం కలిగిన వ్యక్తులు గ్రామంలో ఎవరు లేరని వైద్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం 75 మందికి వైద్య పరీక్షలు చేసి వేరే వేరే రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఈ క్యాంపు సందర్భంగా నాంచార పురం గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ మధు సర్పంచ్ కావేరి, గ్రామ పెద్దలు నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు తదితరులు కలిసి గ్రామంలో అన్ని వీధుల్లో బ్లీచింగ్ చల్లి ఎబిట్‌ని పిచికారి చేయటం జరిగింది. ఈ క్యాంపు సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఇంకుడు గుంతలు నీటి నిల్వ ఉండకూడదని ఎప్పటికప్పుడు ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నట్లయితే వ్యాధులు చోక కుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, అలాగే చిన్న పల్లలు విషయంలో ఈ సీజన్లో చాలా జాగ్రత్తగా పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ కుప్పమ్మ, ఎంఎల్‌హెచ్ పిసిహెచ్ మాణిక్యం, రావట్లేదు పద్మావతి, ఆశ వర్కర్లు సుకన్య, సిహెచ్ రేణుక, కె.వి.రమణమ్మ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కూటాగుండ్ల అంబేద్కర్ కాలనీలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కూటగుండ్ల గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో నూతన అశోక్ చక్రి వాటర్ ప్లాంట్ గురువారం కొటికల వెంకటరత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూలం ప్రాంతమైన కూటాగుండ్ల గ్రామంలో ఫ్లోరిన్ బారి నుండి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భంలో వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు తక్కువ రేటుతో ఇంటింటికి మినరల్ వాటర్ సప్లై చేయటం జరుగుతుందని ఈ అవకాశాన్ని కూటగుండ్ల, మరవ, గోపాలపురం, మల్లవరం, దాసర్లపల్లి, సీతారాంపురం తదితర గ్రామాల వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెళ్లిళ్లకు ఫంక్షన్లకు ప్రత్యేకంగా కూలింగ్ వాటర్ సప్లై చేయబడును. ఈ కార్యక్రమంలో కట్టా రాంబాబు కొటికల రాజబాబు, కొటికల రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దుర్గాదేవిగా అలంకరణ



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం వి.ఆర్.నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఎనిమిదవ రోజు గురువారం పెద్దమ్మతల్లి అమ్మవారిని దుర్గాదేవి అలంకరణచేసి దేవస్థానం అర్చకులు గురుచెన్నకేశవ ఆచారి అధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం హెూమపూజలు నిర్వహించి మహానైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో ఉభయదాతలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 85వ రోజు డొక్కా సీతమ్మ అన్నదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం నందు ప్రతిరోజు ఇంటి భోజనంలా, విందు భోజనంలా పేదలకు, కూలీలకు, విద్యార్థులకు ఉచితంగా భోజన సదుపాయాన్ని కల్పించడం సంతృప్తిని ఇస్తుందని నిర్వాహకులు జడ బాల నాగేంద్ర యాదవ్ తెలిపారు. ఒంగోలు నగరంలోని డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం నందు నిర్విరామంగా 85వ రోజు గురువారం ఉచిత భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్, డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం నిర్వాహకులు జడబాల నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రతిరోజు ఒంగోలు నగరంలో ఆకలితో ఉన్నవారికి ఉచిత భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నామని, ఇందుకు సహకరిస్తూ విరాళాలు అందజేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి జనసేన నాయకులు బాలినేని శ్రీనివాస రెడ్డి అన్నదాన కేంద్ర నిర్వహణకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ గా తన వంతు ఒంగోలు నగరంలో పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన లక్ష్యాలను నిరంతరం ప్రజల్లోని తీసుకొని వెళ్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని కొనసాగించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం సభ్యులు మెట్ల రామకృష్ణ, కోటా సుధాకర్, పార్శ కోటయ్య అంజి తదితరులు పాల్గొన్నారు.

## 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం కేంద్ర క్యాబినెట్ నిర్ణయం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం కేంద్ర కేబినెట్ నిర్ణయం భారతీయ జనతా పార్టీ గిద్దలూరు టౌన్ ఆధ్యక్షులు ఆపిసెట్టి ఉదయ్ శంకర్(శేకర్) దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన( పిఎంజికెఏవై) సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించిందన్నారు. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో రూ.4,406 కోట్లతో 2280 కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి అంగీకరించింది.

## ఎన్‌యంఆర్‌లను రెగ్యులర్ చేయాలని ఎరిక్షన్‌కి వినతి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని మలేరియా శాఖలో మార్కాపురం డివిజన్లో మలేరియా శాఖలో 1986 నుండి ఎన్.ఎం.ఆర్‌లుగా దాదాపు 30 మందికి పైగా పనిచేయుచున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 212 / 94 ప్రకారము 25 నవంబర్ 1993 ఐదు సంవత్సరంలో పూర్తి చేసిన వారిని రెగ్యులర్ చేయవలసిందిగా జీవో ఉన్నప్పటికీ జీవో వచ్చి 38 సంవత్సరాల అయినప్పటికీ ఎస్సీ, ఎస్టీలైన ఎన్‌యంఆర్‌లను, రెగ్యులర్ రైస్ చేసి ఉండలేదు ఈ విషయమై ఎస్సీ ఎస్టీ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుల ఇశ్రాయేల్ ఎస్సీ, ఎస్టీలైన ఎన్.ఎం.ఆర్‌లను జీవో నెంబర్ 212 ప్రకారం రెగ్యులరైజ్ చేసే విషయమై ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబుని కలిసి ఎస్సీ, ఎస్టీలైన ఎన్.ఎం.ఆర్‌లను రెగ్యులర్ చేసే విషయమై న్యాయం చేయవలసిందిగా తెలియచేయగా 212జీవో ప్రకారం రెగ్యులరైజ్ చేసే విషయమై అవసరమైతే హెల్త్ మినిస్టర్‌తో, హెల్త్ సెక్రటరీతో మాట్లాడి ఎన్.ఎమ్.ఆర్ రెగ్యులరైజేషన్ విషయంలో న్యాయం చేస్తానని తెలియజేశారు. ఎరిక్షన్‌బాబుని కలిసిన వారిలో చిన్నదోర్నాల, ఎర్రగొండపాలెం, మార్కాపురం నుండి ఎన్ఎంఆర్‌లు జడ్డా ప్రకాష్‌రావు, రాచేటి వెంకటయ్య, ఎలకపాటి సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## మెళకువలు పాటిస్తే కంది కొమ్మలు ఉధృతం




పామూరు, మేజర్‌న్యూస్: మెట్ట ప్రాంతాలలో సాగు చేసిన కంది పంటలో కంది పంట పైన కొమ్మలు తుంచడం వలన కొమ్మలు పుష్కలంగా వస్తాయని వ్యవసాయ అధికారి కె.రాధ అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గురువారం పామూరు మండలంలోని దూబగుంట గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. రైతుల సాగుచేసిన కంది పంటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏవో రాధ మాట్లాడుతూ 45 నుంచి 65 రోజుల కంది పంటలో రైతులు సస్యరక్షణ మెలకువలు పాటించి పైన కాండం కొమ్మలు తుంచడం వలన విపరీతంగా కొమ్మలు వస్తాయని ఈ విధానాన్ని ప్రతి రైతు పాటించాలని సూచించారు. నత్రజని యూరియా ఫాటోస్ పోషకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దయండే శివశంకర్, పోతురాజు వెంకట్రావు, కోటపాటి సంజీవరెడ్డి, సైతం కృష్ణారెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ-పంచాయితీ వారోత్సవాలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు మండలంలోని ఆయా గ్రామ పంచాయితీల్లో గ్రామసభలు నిర్వహిస్తు న్నట్లు మండల పరి షత్ అభివృద్ధి అధికారిణి ఎన్.విజయ గురువారం తెలిపారు. 14వ తేదీ చాకిచర్ల, పెద్దపట్టపుపాలెం, చాగొల్లు, 15-రామాయ పట్నం, వీరేపల్లి,16-భీమవరం, బద్దిపూడి, 17-ఉలవపాడు,18-ఆత్మకూరు, మన్నేటి కోట, కృష్ణాపురం, 19-కరేడులో గ్రామసభలు నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తప్పకుండా హాజరుకావాలని ఎంపీడీఓ తెలిపారు.

## పంట నమోదు జాబితాల ప్రదర్శన



దొనకొండ, మేజర్‌న్యూస్: 2024-25ఖరీఫ్ సాగులో ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతుల జాబితాలను మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో సామాజిక తనిఖీ కోసం ప్రదర్శిస్తునట్లు మండల వ్యవసాయాధికారి లక్ష్మి నారాయణ తెలిపారు పెద్దన్నపాలెం రైతు సేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన జాబితాల ప్రదర్శనను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 15569 ఎకరాలో 5279మంది రైతులు పంట నమోదు చేసుకునారు రైతులు జాబితాలో తమ పేర్లు చూసుకొని ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ రైతు సేవ కేంద్ర సిబ్బందికి రాతపూర్వకంగా తెలియచేయాలన్నారు. అందుకోసం ఈనెల 16వ తేదీ వరకే సమయం ఉన్నట్లు ఆయన తెలిపారు.

## 200 పశువులకు ఉచిత వైద్యపరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేదగోళ్లపాలెం గ్రామంలో బాపట్ల జిల్లా గ్రామీణ సేవల విభాగం ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ మహేష్,రేచల్ దివ్య ,కిరణ్‌లు 200 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈసందర్భంగా జెడి వేణుగోపాల్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గ్రామాలలో నిర్వహించే పశువైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు.రైతులు 100 మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ శంకరరావు, పున్నయ్య శాస్త్రి,తుమ్మల శ్రీనివాసరావు, పచ్చబొట్ల పొలిరాజు,లక్షణ పాల్గొన్నారు.

## శ్రీ దండి పార్వతి అమ్మవారి తెప్పోత్సవం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ దండీ పార్వతి అమ్మవారి తెప్పోత్సవం గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వార్షికంగా దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీదండి పార్వతి అమ్మవారి సేవా కాపు సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి తేపోత్సవం నిర్వహించడం జరుగుతూ వస్తుంది. ముందుగా అమ్మవారిని కోవెల నుండి పల్లకిపై ఊరేగింపుగా తీసుకువచ్చి వెల్లటూరు చానల్లో ఏర్పాటు చేసిన తెప్పపై ప్రతిష్టించారు.పిడబ్ల్యుడి ఫుట్ బిడ్జి వద్ద నుండి,తెప్ప ఊరేగింపు నిర్వహించారు.అక్కడనుండి భట్టిప్రోలు మెయిన్ బస్టాండ్ వరకు రెండు కిలోమీటర్ల పొడవున మహిళలు,భక్తులు అమ్మవారికి టెంకాయలు, పూలు పండ్లు సమర్పించి హారతులు లిచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘపెద్దలు, యువత పాల్గొన్నారు.అనంతరం పురవీధుల్లో అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. తెల్లవారులు అమ్మవారి ఊరేగింపు నిర్వహించి,శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారు కోవెలకు చేరనున్నది.

## దుర్గాదేవిగా కామాక్షి అమ్మవారు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవరోజు గురువారం శ్రీకామాక్షి అమ్మవారిని దుర్గాదేవి అలంకరణచేసి దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో పూజలుచేశారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం శ్రీకామాక్షి అమ్మవారు చంద్రమౌళీశ్వరస్వామికి పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం అలంకరణ చేసి పూజలు నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారు స్వామివార్లను దర్శించుకుని పూజ లుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భజనలు భక్తిగీతాలతో కనువిందు చేశారు.

## చిరుజల్లులతో పునాస మామిడి పూతకు నష్టం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ప్రతిరోజు చిరుజల్లులు కురుస్తున్నాయి. ఒకరోజు పగటిపూట వర్షం కురిస్తే మరుసటి రోజు రాత్రి వేళల్లో వర్షం కురుస్తుంది. వారం రోజులుగా ఇదే పరిస్థితి ఈ చిరు జల్లుల వల్ల పునాస మామిడి తోటల్లో పూతలు దెబ్బతింటున్నాయి. పునాస మామిడి తోటలు మే నెల నుంచి నవంబర్ వరకు దశలు దశలుగా పూతలు పూస్తాయి. ముందుగా పూసిన పూతల వల్ల ఏర్పడిన మామిడి కాయలను రైతులు 3 వారాల క్రితమే కోసి వేశారు.

# మల్లాయపాలెంలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని పాత మల్లాయపాలెం ఎస్‌సికాలనీ, బిసి కాలనీ రామాలయ వీధి, కొత్త మల్లాయపాలెం ఎస్సీ కాలనీ, గ్రామం పలు వీధుల్లో డ్రైనేజీ కాలువ గుండా ప్రవహించే మార్గం లేక రోడ్లపై ప్రవహిస్తూ గుంతలుగా మరి మురుగు నీరు నుంచి దుర్గంధం వెదజల్లుతుంది. ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడవలసి వస్తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రతి గల్లీలో మురుగు నీరు ఉండడంతో మా తలరాతలు ఇంతేనంటు కాలం గడుపుతున్నారు. దుర్గంధం వెదజల్లడం వల్ల అనేక మంది పిల్లలు, పెద్దలు రోగాల బారిన పడుతున్నారు. పగలు, రాత్రి తేడ లేకుండ దోమలు దాడి చేసి మలేరియా,డెంగ్యూ రోగాలతో హాస్పటల్‌కు క్యూ కడుతున్నారు. మురుగు నీరు నిండి దోమల వ్యాప్తికి వృద్ధి చెందుతుంది. ఈ అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు ప్రతి రోజూ మురుగునీటి మధ్య సహ జీవనం సాగిస్తున్నారు. రోగాలకు గురౌతున్నా పరిస్థితులు దపరిస్తున్నాయి. అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరైనా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందనా కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా, దోమల బెడద, విషజ్వరాల నుండి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# నేటితో మద్యం దుకాణాల దరఖాస్తు ముగుస్తుంది



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇవాళ సాయంత్రం మద్యం దుకాణాల దరఖాస్తుల గడువు ముగుస్తుందని తెలిపారు ఎక్సైజ్ సూపర్నెంట్ దేవతత్.బాపట్ల జిల్లా ప్రొబిజన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం ఎక్సైజ్ సూపర్నెంట్ దేవదత్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపర్నెంట్ దేవదత్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పరిధిలో 7 ప్రొబిజన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయి. బాపట్ల, చీరాల, వేమూరు,అద్దంకి, రేపల్లె, పర్చూరు, నగరం. ఈ 7 స్టేషన్ల పరిధిలో 117 మద్యం షాపులు ఉన్నాయి. బాపట్ల 19 షాపులు. రేపల్లె 12 షాపులు.వేమూరు 12 షాపులు,నగరం 12 షాపులు,చీరాల 24 షాపులు,పర్చూరు 15 షాపులు,అద్దంకి 23 షాపులు ఉన్నాయి. ఈ ఏడు స్టేషన్ల పరిధిలో గురువారం వరకు అభ్యర్థుల నుండి 1346 దరఖాస్తులు వచ్చాయి. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేయదలచిన వారు శుక్రవారం సాయంత్రం ఏడు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సూపర్నెంట్ దేవదత్ తెలియజేశారు. ఈ నెల 14వ తారీకు న బాపట్ల ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి ద్వారా లక్కీ డ్రా తీయడం జరుగుతుందని తెలియజేశారు. షాపులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ 14 వ తారీకు ఉదయం 7:00 కల్లా హాజరు అవ్వాలని తెలిపారు.ఈ సమావేశం లో బాపట్ల ప్రొబిజన్ అండ్ ఎక్సైజ్ సీఐ గీతిక ఉన్నారు.

# ఎస్సీ, ఎస్టీ భూములు రక్షణకు చర్యలు తీసుకోవాలి



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రెవెన్యూ డివిజన్‌లోని గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి అని చీరాల ఆర్డీవోను దళిత నాయకులు విజ్ఞప్తి చేసేరు. గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళీ అదేశ్యాలతో చీరాల ఆర్డీవోను కలిసి దళితుల భూముల సమస్యలను అలాగే ఎస్సీ, ఎస్టీ కేసులో కొంత మంది తహసీల్దార్‌లు సకాలంలో రిపోర్టులను పంపకపోవడం పై చర్చించారు అలాగే కారంచేడు మండలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూములను కొనుగోలు చేసి ఇచ్చిన భూములను ప్రభుత్వం రుణ మాఫీ చేసి బాధితులకు భూ హక్కు కల్పించవలసిన ఉంది కానీ కారంచేడు తహసీల్దార్ ఆన్లైన్ చేయకుండా పన్నెండు మంది దళిత భాడుతులను వేధిస్తున్నారు అని ఆర్డీవోకి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా కలక్టర్ ఫోన్ చేసేరు అని వెంటనే తను కారంచేడు తహసీల్దార్‌కు ఫోన్ చేసి ఈ భూములను ఎందుకు ఆన్లైన్ చేయలేదో రిపోర్ట్ ఇవ్వాలి అని అడిగేను అని అన్నారు. చీరాల ఆర్డీవోని కలిసిన వారిలో దళిత నాయకులు నీలం నాగేంద్రం, మచవరపు జూలియన్, గంట సుబ్బారావు, సృజన్ మాదిగ, గోశాల అశోక్, కాకుమాను రవి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి నిర్ణయం హర్షణీయం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని దేవాలయాలకు స్వయం ప్రతిపత్తిని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని బాపట్ల జిల్లా అర్చక సేవా సంఘం కన్వీనర్ డాక్టర్ మేడూరి శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు.గురువారం ఆయన వేమూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు అమలు చేసే ప్రక్రియలో భాగంగా దేవాదాయ శాఖలో అనేక మార్పులు తీసుకు రావడం శుభపరిణామమన్నారు.అతి తక్కువ ఆదాయం కలిగిన ఆలయాలలో పనిచేసే అర్చకులకు ధూప, దీప,నైవేద్య పథకం ద్వారా వేతనాలు పెంపు చేయడం, అలాగే దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించే విధానాన్ని అమలులోకి తీసుకువచ్చే విధంగా ఉత్తర్వులను జారీ చేయడం లాంటి నిర్ణయాలు, ఆలయ వ్యవస్థలో అర్చక వ్యవస్థలో విలువలను కాపాడేం దుకు ఎంతగానో దోహదప డతా యని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉన్నతాది . కారులు జారీచేసిన జీవో ప్రకారం ప్రతి దేవాలయంలో వైదిక కమిటీని నియమించాల్సి ఉంటుం దన్నారు. ఉత్తర్వులు జారీ చేసేందుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,దేవాదాయ శాఖ మంత్రి, ముఖ్య కార్యదర్శి లకు అర్చక సేవా సంఘం పక్షాన ఈ సందర్భంగా మూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

# గోకరాజు మూర్తి రాజును పరామర్శించిన గాదె



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ గోకరాజు మూర్తి రాజును పరామర్శించిన మాజీ మంత్రి తనయుడు గాదె మధుసూదన రెడ్డి గత కొన్ని రోజుల క్రితం గోకరాజు నల్లి బోయిన వారి పాలెం కు చెందిన ప్రముఖ వ్యక్తి, పిట్టలవాని పాలెం పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్ మూర్తి రాజు అమ్మ స్వర్గస్తులు అయ్యారన్న విషయం తెలుసుకున్న గాదె మధుసూదన రెడ్డి గురువారం మూర్తి రాజు స్వగృహము నందు గోకరాజు అల్లూరమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు డేగల రవి రెడ్డి, గోవతోటి విజయ్, కుంచల వీర రాఘవరెడ్డి, మారుబోయిన శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



హనుమంతునిపాడు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు గ్రామాన్ని సందర్శించిన హనుమంతుని పాడు ఎస్సై కె.మాధవరావు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలు సైబర్ నేరాలు జరగ కుండా ఉండాలంటే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అపరిచిత వ్యక్తు లు గ్రామాల్లో సంచరిస్తుంటే తగిన సమా చారం పోలీసు సిబ్బందికి తెలియజే యాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించా లని అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వాహన దారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సునీతను కలసిన టీడీపీ శ్రేణులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సునీతకు పుష్పగుచ్ఛం అందజేసి టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి,మాజీ ఎంపీటీసీ కట్టా సుజాత ,పిట్ల వసం తరెడ్డి,కుమ్మరికుంట దాస్ ,నియో జకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రఫీ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,కరిముల్లా ఖాన్, మస్తాన్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించటమే ప్రధాన ఉద్దేశం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒంగోలు నుండి గుంటూరు వైపు వెళ్లే రోడ్లో తరచుగా జరుగుతున్న ప్రమాదాలను నివారించటంలో భాగంగా ఎస్సై శివరామయ్య వారి సిబ్బందితో ప్రతిరోజు రాత్రి సమయంలో అర్ధరాత్రి 2 గంటల నుండి 4 గంటల వరకు వచ్చే పోయే వాహనాలను ఆపి నీటితో వారి ముఖం కడిగించి డ్రైవర్లకు నిద్రమత్తు తొలగించి వాహనాలు ప్రమాదాలు జరగకుండా నివారించుటకు తమ వంతుగా ప్రయత్నం చేయుచున్నారు. హైవే మీద ముఖ్యమైన జంక్షన్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్క డ్రైవర్‌కి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తున్నారు.

## నమ్మినవారికి ఆత్మబంధువుగా గాదె మధుసూదన్ రెడ్డి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని రెడ్ల పాలెం గ్రామంలో పెరుమాళ్ళ శ్రీనివాస్ రెడ్డి(32) ఇటీవల పాముకాటుకు గురై చనిపోయిన విషయం తెలుసుకొని వారి స్వగృహములకు వెళ్లి భార్య, పిల్లల కు ధైర్యం చెప్పి 10,000/- ఆర్థిక సహాయం అందించి న బాపట్ల నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూదన రెడ్డి, గోవతోటి విజయ్, డేగల రవి రెడ్డి, కుంచల వీరరాఘవరెడ్డి, అలవల అశో క్ రెడ్డి, తుమ్మ శివారెడ్డి, గాదె యువసేన పాల్గొన్నారు.

## వెదుళ్ళపల్లిలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం వెదు ళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం ప్రధానమంత్రి మాతృత్వ అభిమాన్ కార్యక్రమం నిర్వహి ంచారు. బాపట్ల జిల్లా ఎన్ టి ఎఫ్ అధ్యక్షులు దేవరకొం డ రాము ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ పాల్గొని పండ్లు, వాటర్ బాటిల్స్ గర్భిణి స్త్రీలకు అందిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి మానస ప్రియదర్శిని ఎం ఓ, డాక్టర్ ఎస్ వైష్ణవి కృష్ణ ఎంఓ, డి ప్రసాద్ ఎం పి హెచ్ ఈ ఓ, డి పద్మ పిహెచ్ఎన్, ఎన్ రవిశంకర్ ఎం పి హెచ్ ఎస్, గ్రిబిక హెచ్.వి, ఎన్ దేనమ్మ ఎస్ ఎన్, ఎం పద్మావతి సిహెచ్ఓ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య శాల సిబ్బంది, వెదుళ్ళపల్లి, స్టువర్టుపురం, బేతపూడి, కొత్తపాలెం, కావూరి వారి పాలెం, పోతురాజు కొత్తపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధనిగా త్రిముఖదుర్గాంబ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవ కోనలో విజయదశమి పండు గ సందర్భంగా దేవీశరన్న వరా త్రి ఉత్సవాల సందర్భ ంగా ఎనిమిదవరోజు గురు వారం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మ వారిని మహి షాసురమర్ధని అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మ వారికి కాలభైరవే శ్వరస్వామి, నగరేశ్వరస్వామివార్లకు పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని మహిషాసురమర్ధని అలంకరణ చేసి దేవస్థానం అర్చకులు కె.వెంకటనరసయ్య, పి.రామ్మూర్తిశర్మ, సుధాకరశర్మల అధ్వర్యంలో అర్చకబృందం వివిధ హొమపూజలు నిర్వహించి అనంతరం నైవేద్యం సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో సర్పంచ్ ముప్పాళ్ల శ్యామల వెంకటనారాయణ, యం.శ్యా మసుందరరాజు, సిద్దురమణారెడ్డి, పలువురు ఉభ యదాతలు, అర్చకబృందం, భక్తులు పాల్గొని అమ్మ వారు స్వామివార్లను దర్శించుకుని పూజలుచేసి మహానై వేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల కు ఇబ్బందులు లేకుండా దేవస్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి సూచనలతో సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

# అధికారులు భాధ్యతగా పనిచేయాలి

- ఎంపిపి మూడ మంచు వెంకటేశ్వర్లు
- మొక్కుబడిగా జరిగిన మండల సర్వసభ్య సమావేశం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని పార్టీలకతీతంగా బాధ్యతగా పనిచేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మూడమంచు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి కోరం సరిపడా ఎంపిటిసి సభ్యులు అతికొద్దిమంది సర్పంచులు హాజరవడం గమనార్హం. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు అధికారులు సంబంధిత శాఖల సమాచారాన్ని సభ్యులకు వివరించారు. మండలంలో ఇటీవల ఉపాధిహామీ పథకం కింద జరిగిన గ్రామసభలను కొన్ని పంచాయతీలలో నిర్వహించారని అంతేకాకుండా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వలేదని ఎంపిటిసి బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచులు యస్.ఆర్.ఆంథోని, బొట్లాచిరంజీవి,కొందరు సభ్యులు ఎపిఓను వివరణ అడగ్గా ఎంపిపి మూడ మంచు జోక్యం చేసుకుని అధికారులు పార్టీలకతీ తంగా పనిచేయాలని గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహించేటపుడు సమాచారం ఇవ్వాలని ఎపిఓకు సూచించగా రానున్న రోజుల్లో పొరపాట్లు జరగకుండా ప్రతిఒక్కరికీ తెలుపుతామని అన్నారు. ఉప్పలపాడు పంచాయితీలో కరెంటు స్తంభాల ఏర్పాటుకు పంచాయతీ నుండి బిల్లులు చెల్లించినా ఇంతవరకు విద్యుత్తు స్థంభాలు వేయలేదని అదేవిధంగా కోవిలం పాడు పంచాయతీ మిట్టపాలెం గ్రామంలో కొత్తగా స్తంభాలు వేశారని విద్యుత్ తీగెలు వేయలేదని సర్పంచ్ ఖాదరబీబుజ్జి విద్యుత్ అధికారి దృష్టికి తీసుకురాగా పరిశీలిస్తామని ఎఇ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని చెన్నపునాయునిపల్లె పాఠశాలకు పియంసి చైర్మన్ ఎన్నికకు సంభందించి అర్హత లేకపోయినా అప్పటికప్పుడు రికార్డుల్లో విద్యార్థులపేరు నమోదు చేసి చైర్మన్‌గా ప్రకటించారని ఎంఇఓను ఎంపిపి వివరణ అడగ్గా పరిశీలిస్తామని అదేవిధంగా మండలంలోని డిజిపేట ఉన్నత పాఠశాల భవనాలు రేగులచెలక,ఏకునాం పురం ప్రాథమిక పాఠశాలల భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంఇఓ తెలిపారు. పశు వైద్యాధికారి డాక్టర్ మునీర్ మాట్లాడుతూ మండలా నికి 25గోకులాల షెడ్లులు మంజూరు అయినట్లు ఉపాధి అధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిధం గా మండలంలో గొర్రెలు,జీవాలకు ఉచితంగా నట్టల నివారణ టీకాలు వేయన్నునట్లు తెలిపారు.మండలం లోని సిఎస్ పురం నుండి సీతారామపురం వరకు బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రేగులచెలక సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో ప్రజాప్రతినిధు లను సమన్వయం చేసుకుని ప్రజాసమస్యల పరిష్కారానికి గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఎంపిడిఓ షేక్ ఖాదరబీ, డిప్యూటి తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ, పశువైద్య, జలవనరులు, హౌసింగ్, ఉపాధి, వైద్యశాఖ, విద్యాశాఖ, విద్యుత్, పంచాయతీ రాజ్, ఐసిడిఎస్, వెలుగు అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా దీపావళి టపాసులు నిల్వ ఉంచితే చట్టపరమైన చర్యలు డీఎస్పీ నాగరాజు



మార్కాపురం, మేజర్‌న్యూస్: అక్ర మంగా దీపావళి టపాసులు నిర్వహించితే చట్టపరమైన చర్య లు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ నాగరాజు గురువారం సాయంత్రం పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఎటువంటి అనుమతి లేకుండా చిలకలూరిపేట నుంచి మార్కాపురానికి అక్రమంగా తరలిస్తున్న సుమారు 3.5 లక్షలు విలువచేసే బాణసంచాను స్వాధీనం చేసుకున్న మార్కాపురం పట్టణ పోలీసులు, 5 మంది అరెస్ట్ వీటికి సంబంధించి ఆయన కార్యాలయంలో వివరాలు డి.ఎస్.పి నాగరాజు తెలిపారు. అలాగే వాహనాన్ని కూడా సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సిఐ సుబ్బారావు, పట్టణ ఎస్ఐ సైదుబాబు పాల్గొన్నారు.

## రతన్ టాటాకు అన్నం నివాళులు



బాపట్ల మేజర్ న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గ్రూప్ చైర్మన్, పద్మ విభూషణ్ శ్రీ రతన్ నోవల్ టాటా మరణం భారతదేశానికి తీరని లోటు అని తెలియజేశారు బిజెపి నాయ కుడు ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్.భారత పారిశ్రామిక రంగానికి కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా ఆదర్శంగా నిలిచారని. ఆయన నేతృత్వంలో ఉప్పు నుండి మొదలుకొని, విమానయాన రంగంలో వరకు భారత దేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారని. ఆయన హయాంలో టాటా అంటే భారతదేశపు ఉనికి గా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారని ఆయన కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయం అని తెలిపారు. ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, టాటా గ్రూప్ సంస్థల కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నిబంధనలకు తిలోధకాలు

- కాలువలో పైప్‌లు కల్వర్ట్ నిర్మాణం
- కొరవడిన అధికారులు పర్యవేక్షణ





దర్శి, మేజర్‌న్యూస్: వడ్డించే వాడు మన వాడు ఏ పంక్తి లో కూర్చున్న సరే అనే పందాంగా ఎన్ఎస్‌పి అధికారులు తీరు ఉందని పలువురు రైతులు అంటున్నారు. సామాన్యులు తూములు వేసుకోవాలన్నా, చిన్న పాటి పని చేసుకోవాలన్నా రైతులకు పలు నిబంధనలు వర్తిస్తాయి. బడా బాబు లకు ఇవేమి వర్తించవు అన్న మాదిరిగా ఉందిని పలువురు రైతులు అంటున్నారు. దర్శి కి కూత వేటు దూరం లో ఉన్న వీరయా పాలెం సాగర్ కాలువలో యాదేచ్ఛగా తూములు వేసి వెంచరుకు వెళ్లేందుకు కల్వర్ట్ ఏర్పాటు చేశారు. ఇవి ఏమి సంబదించిన అధికారులకు పట్టలేదు. వీరయా పాలెం మేజర్‌కు గతంలో అధికారులు సిమెంట్‌తో లైనింగ్ ఏర్పాటు. రైల్వే ట్రాక్ పక్కన గల వీరయా పాలెం మేజర్ ప్రక్కన గల పొలంలో వెంచర్ వేయటానికి పొలంను చదును చేశారు. రాక పోకలకు సాగర్ కాలువ లో పైప్ లతో కల్వర్ట్‌లు ఏర్పాటు చేసి సాగర్ కాలువలో కల్వర్ట్ ఏర్పాటు చేయటం నిబంధనలకు విరుద్ధం. తప్పనిసరి పరిస్థితులలో ఏర్పాటు చేయాలంటే ఉన్నతధికారులు అనుమతి తప్పనిసరి. ఎటువంటి అనుమతి లేకుండానే కాలువలో పైప్‌లు వేసి దాని మీద మట్టి పోసి వెంచర్ వెళ్లేందుకు రాక పోకలకు ఏర్పాటు చేసుకున్నారు. కాలువ ప్రక్కన గల సాగర్ కాలువ కట్ట ను సైతం చదును చేసి ఉండటం గమ నర్హం. కాలువలో పైప్‌లు వేసి దాని పై మట్టి పోశారు. కొద్ది పాటి వర్షం కురిసిన ఆ వానకు మట్టి జారీ కాలువ లోపడి మేరక తెలి మేరక ఏర్పడి నీటి ప్రవాహం కూడా తగ్గుతుందని రైతులు అంటున్నారు తమ పొలాలు వద్ద ఏర్పాటు చేసుకోవాలన్నా పలు అనుమతులు తీసుకోవాలి ఇవేమి రియల్ ఎస్టేట్ వ్యాపారులు కు వర్తుంచావు అని రైతులు అంటున్నారు. సాగర్ కాలువపై అధికారులు పర్యవేక్షణ కొరవడిందని రైతులు అంటున్నారు. దీనిపై ఎం.ఎస్.పి ఎఈ భరత్‌ను వివరణ కొరగా కాలువపై కల్వర్ట్‌లు ఏర్పాటు చేయటం చట్ట విరుద్ధమని, ఈ విషయం తమ దృష్టికి రాలేదని పరిశీలించి తొలగిస్తామని ఎఈ తెలిపారు.